తెలంగాణ శాసనసభ
దినపత్రికలో
అన్ని రకాల ప్రకటనలు
అడ్వర్టైజ్మెంట్స్ మరియు
వార్తల కోసం
సంప్రదించండి: 9100900931

TELANGANA SHASANA SABHA
TELTEL/2016/68867
తెలంగాణ శాసనసభ
తెలుగు దినపత్రిక
Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,
తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 203 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | శనివారం 28 డిసెంబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-

# మన్మోహన్ సింగ్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
# పార్థివదేహం వద్ద మంత్రులతో కలసి శ్రద్ధాంజలి

- ఢిల్లీకి చేరుకొని నేరుగా మన్మోహన్ సింగ్ నివాసానికి సీఎం
- మన్మోహన్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన తెలంగాణ సీఎం
- మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి నివాళు లర్పించిన ఢిల్లీ సీఎం అతిశీ,కేజ్రీవాల్



**న్యూఢిల్లీ,డిసెంబర్27(శాసనసభ):** మాజీ ప్రధాని, ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ పార్థివ దేహానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళు లర్పించారు. సీఎంతోపాటు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి దామోదర రాజనర్సింహ, తెలంగాణ ఎంపీలు ఢిల్లీలోని మోతీలాల్ నెహ్రూ మార్గ్ వద్ద ఉన్న మన్మోహన్ సింగ్ నివాసానికి చేరుకున్నారు. పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి డిమాండ్ చేశారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం భారతదేశ ప్రజలకు తీర్చలేనటువంటి లోటన్నారు. 1991లో పీవీ నరసింహారావు ప్రధాని మంత్రిగా ఉన్నప్పుడు మొట్ట మొదటిసారిగా మన్మోహన్ సింగ్‌ను ఆర్థిక శాఖ మంత్రి నియమించారని గుర్తు చేశారు. 15 టన్నుల బంగారాన్ని కుదవపెట్టి ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇచ్చారన్నారు. భారతదేశ ఆర్థిక పరిస్థితి కుదేలైన సమయంలో ప్రధానిగా పీవీ నరసింహారావు, ఆర్థిక శాఖ మంత్రిగా మన్మోహన్ సింగ్ వచ్చారని వెల్లడించారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి గల ముఖ్య కారకుడు మన్మోహన్ సింగ్ అని మల్లు రవి కొనియాడారు. ఆ ఐదు సంవత్సరాలు ఆర్థిక ఇబ్బందులను బయటపడి ప్రగతి పథంలో ముందుకు వెళ్ళిందన్నారు. మన్మోహన్ సింగ్ అంటేనే సంస్కరణలకు పెట్టింది పేరని.. దేశం ఒక మహా నేతను కోల్పోయిందన్నారు. మన్మోహన్ సింగ్ తీసుకువచ్చిన సంస్కరణల అడుగుజాడల్లోనే తదుపరి వచ్చిన ప్రధాన మంత్రులు నడుచుకున్నారని స్పష్టం చేశారు. ఆయనను గొప్ప ప్రధానిగా గుర్తించి సేవలను అందరూ తలచుకుంటున్నారన్నారు.

## మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి నివాళి అర్పించిన మోదీ,అమిత్ షా..



- మోతీలాల్ నెహ్రూ మార్గ్ లోని నివాసంలో మన్మోహన్ పార్థివదేహం
- మన్మోహన్ భార్యను ఓదార్చిన మోదీ
- మన్మోహన్ సింగ్ కు నివాళి అర్పించనున్న చంద్రబాబు

**ఢిల్లీ / శాసనసభ :** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా నివాళి అర్పించారు. ఢిల్లీలోని మోతీలాల్ నెహ్రూ మార్గ్ లో ఉన్న మన్మోహన్ నివాసంలో ఆయన పార్థివదేహాన్ని ఉంచారు.కాసేపటి క్రితం మన్మోహన్ నివాసానికి మోదీ, అమిత్ షా వెళ్లారు. ఆయన పార్థివదేహానికి నివాళి అర్పించిన అనంతరం... ఆయన భార్యతో మోదీ మాట్లాడారు.ఆమెను ఓదార్చారు. మన్మోహన్ మృతి పట్ల సంతాపాన్ని తెలియజేశారు.మరోవైపు, ఈ మధ్యాహ్నం ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీకి బయల్దేరు తున్నారు. మన్మోహన్ సింగ్ కు చంద్రబాబు నివాళి అర్పించనున్నారు. తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కూడా మాజీ ప్రధాని పార్థివదేహానికి నివాళి అర్పించనున్నారు.

## తిరుమలలో తెలంగాణ భక్తులు నిర్లక్ష్యానికి గురవుతున్నారు:
## కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు

- తెలంగాణ ప్రజాప్రతినిధులు ఇచ్చే సిఫార్సు లేఖలను టీటీడీ స్వీకరించడం లేదన్న మంత్రి
- చంద్రబాబుతో మాట్లాడగా సానుకూలంగా స్పందించారని వెల్లడి
- తెలంగాణ నుంచి టీటీడీకి అధిక ఆదాయం వస్తోందన్న తెలంగాణ మంత్రి

**శాసనసభ / హైదరాబాద్ :** గత వైసీపీ ప్రభుత్వం మొదలు నేటి వరకు తిరుమలలో తెలంగాణ భక్తులు నిర్లక్ష్యానికి గురవుతున్నారని తెలంగాణ మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆమె నేడు శ్రీశైలం భ్రమరాంబసహిత మల్లికార్జునస్వామిని దర్శించుకున్నారు. »»4లో



## శ్రీవారి దర్శనం...తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై టీటీడీ కీలక నిర్ణయం!

- తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను అనుమతించాలని నిర్ణయం
- వారానికి రెండుసార్లు సిఫార్సు లేఖలను అనుమతించాలని నిర్ణయం
- తెలంగాణ నుంచి వచ్చే సిఫార్సు లేఖలను అనుమతించాలన్న మెజార్టీ సభ్యులు



**శాసనసభ / హైదరాబాద్ :** తిరుమల శ్రీవారి దర్శనానికి తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను అనుమతించాలని తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. వారానికి రెండుసార్లు వారి సిఫార్సు లేఖలను అనుమతించాలని నిర్ణయించింది.శ్రీవారి దర్శనానికి తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను అనుమతించకపోవడంపై ఇటీవల చర్చ సాగుతోంది. మిగతా »»4లో

## దేశవ్యాప్తంగా కులగణన

4లో




**ఢిల్లీ / శాసనసభ :** సిఎం రేవంత్ సూచనకు సిడబ్లూసి సై ఆ మేరకు ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించిన కాంగ్రెస్ అత్యున్నత నిర్ణయక కమిటీ నియోజకవర్గాల పునర్విభజనపై వ్యూహాత్మకంగా వ్యవహరించాలని రేవంత్ ప్రతిపాదన జనాభా ప్రతిపాదికన విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు నష్టమని హెచ్చరిక ఈ విషయంలో ఎఐసిసి ఆచితూచి వ్యవహరిం చాలని హితవు కులగణనతో దేశంలో విప్లవాత్మక మార్పులు: పిసిసి చీఫ్ మహేశ్‌కుమార్ దేశంలో త్వరలో పార్లమెంట్ నియోజక వర్గాల పునర్విభజన జరిగే అవకాశాలు ఉన్నాయని, జనాభా ప్రాతిపదికన జరిగితే దక్షిణాది రాష్ట్రా ల్లో సీట్ల పెంపు తక్కువగా ఉండి నష్టపోయే పరిస్థితి ఉంటుందని అందువల్ల ఏఐసిసి వ్యూహాత్మకంగా ఆలోచించాలని ముఖ్యమంత్రి రేవంత్ రె డ్డి సూచించారు. తెలంగాణలో చేపట్టిన కులగణన దేశంలోనే మార్గదర్శిగా ఉందని, కేంద్ర ప్ర భుత్వం వచ్చే ఏడాది చేయబోతున్న జనగణనలో దేశవ్యాప్తంగా కులగణన కూడా చేపట్టాలని కాంగ్రెస్ డిమాండ్ చేసి పోరాటం చేయాలని సిఎం రేవంత్ అన్నారు. ఈ విషయంలో సిడబ్ల్యుసి ఒక తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించగా రేవంత్ రెడ్డి ప్రతిపాదనను సిడబ్ల్యూసి తీర్మా నం చేసి ఏకగ్రీవంగా ఆమోదించింది.

## నోరు తెరిస్తే సీఎం రేవంత్‌వి పచ్చి అబద్ధాలు



- కవిత నివాసంలో 40 బీసీ సంఘాలతో సమావేశం
- సభను ఏర్పాటు చేసిన సీతక్కకు నమస్కారం అన్న సిక్కు నేత
- పొరపాటును సరిదిద్దుకున్న సిక్కు నేత
- 'సీతక్క' అనడంతో నవ్విన కవిత »»4లో

## కేటీఆర్‌ను 31 వరకు అరెస్టు చేయెుద్దు.. తాజాగా హైకోర్టు ఉత్తర్వులు

4లో





## అజర్ బైజాన్ విమాన ప్రమాదానికి ఉక్రెయిన్ కారణం అంటున్న రష్యా

- పశ్చిమ కజకిస్థాన్ లో కూలిపోయిన విమానం
- 38 మంది ప్రయాణికులు దుర్మరణం
- గ్రోజ్నీ నగరంలో దిగేందుకు విఫలయత్నం చేసిన పైలెట్
- అక్తావు ఎయిర్ పోర్టులో దిగే ప్రయత్నంలో ప్రమాదం

మిగతా »»4లో



## మన్మోహన్ కు కడసారి వీడ్కోలు పలికిన సోనియా



4లో

- నిన్న రాత్రి కన్నుమూసిన మన్మోహన్ సింగ్
- నేడు మన్మోహన్ నివాసానికి వచ్చిన సోనియా, రాహుల్
- మన్మోహన్ భౌతికకాయంపై పుష్పగుచ్ఛం ఉంచిన సోనియా

## ఢిల్లీకి బయల్దేరిన కేటీఆర్



4లో

**శాసనసభ / హైదరాబాద్ :** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియల్లో పాల్గొనేందుకు బీఆర్ఎస్ ముఖ్య నేతలు ఢిల్లీకి బయల్దేరారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, రాజ్యసభ ఎంపీలు, పలువురు నాయకులు శుక్రవారం సాయంత్రం ఢిల్లీకి బయల్దేరి వెళ్లారు. ఆర్థిక సంస్కరణల పితామహుడు మన్మోహన్ సింగ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలోని పార్టీ ఎంపీలు, నాయకుల బృందం ఘన నివాళులర్పించనుంది.

# మన్మోహన్ గొప్ప ఆర్థిక వేత్త

## ఆయన మరణం తీరని లోటు : జగన్



**పులివెందుల,డిసెంబర్27(శాసనసభ):** మాజీ ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు అని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఆయన మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శుక్రవారం పులివెందులలోని తన నివాసంలో జగన్ మాట్లాడుతూ పదేళ్లపాటు దేశ ప్రధానిగా మన్మోహన్ సింగ్ గొప్ప సేవలందించారని ప్రశంసించారు. ఆయన మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆర్బీఐ గవర్నర్ గా, ఆర్థిక మంత్రిగా ఆర్థిక సంస్కరణల తో దేశ పురోభివఅద్ధికి ఎంతగానో కృషిచేశారన్నారు. రాజ్యసభ సభ్యుడిగా, వాణిజ్య మంత్రిత్వ శాఖ సలహాదారుగా, ఆర్థికశాఖ ప్రధాన సలహాదారుగా, ఆర్థిక మంత్రిత్వశాఖ కార్యదర్శిగా, ప్రణాళిక సంఘం చైర్మన్ గా, ప్రధాని సలహాదారుగా, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిటీ చైర్మన్ గా ఇలా ఎన్నో బాధ్యతలు నిర్వహించిన మన్మోహన్ సింగ్ గొప్ప మేధావి అని కొనియాడారు. ఏ బాధ్యత నిర్వహించినా ప్రతి చోటా తనదైన ముద్ర కనబరిచారని గుర్తు చేశారు. ఆయన దార్శనికత ఎప్పటికీ ఆదర్శప్రాయమని అన్నారు. మన్మోహన్ సింగ్ మృతితో దేశం ఒక మహా నాయకుడిని కోల్పోయిందని చెప్పారు.

# ఫార్ములా ఈకార్ రేసింగ్ కేసు


## 31 వరకు కెటిఆర్‌ను అరెస్ట్ చేయొద్దు

## హైకోర్టులో విచారణ..31కి వాయిదా



**హైదరాబాద్,డిసెంబర్27(శాసనసభ):** ఫార్ములా ఈకార్ రేసింగ్ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ వాయిదా పడింది. కేటీఆర్‌ను ఈనెల 31 వరకు అరెస్ట్ చేయవద్దంటూ హైకోర్టు ఆదేశించింది. విచారణను డిసెంబర్ 31కి వాయిదా వేసింది. కాగా.. ఫార్ములా ఈరేస్ కేసుకు సంబంధించి ఇప్పటికే హైకోర్టు డిసెంబర్ 30 వరకు కేటీఆర్‌కు నాట్ టు అరెస్ట్ ఇచ్చిన విషయం తెలిసిందే. కేటీఆర్‌పై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని, అరెస్ట్ చేయవద్దని గత విచారణలో హైకోర్టు ఆదేశించింది. శుక్రవారం ఫార్ములా ఈరేస్ కేసు హైకోర్టులో విచారణకు రాగా.. ఏసీబీ అధికారులు కౌంటర్ దాఖలు చేశారు. అలాగే ఏసీబీ మరో పిటిషన్ కూడా దాఖలు చేసింది. కేటీఆర్ నాట్ టు అరెస్ట్ ఆదేశాలను ఎత్తివేయాలని పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌కు సంబంధించి కౌంటర్ దాఖలు చేయాల్సిందిగా కేటీఆర్, రాష్ట్ర ప్రభుత్వానికి న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను డిసెంబర్ 31 వరకు వాయిదా వేసింది. ఇప్పటి వరకు 30 వరకు ఉన్న నాట్ టు అరెస్ట్‌ను.. మరొక్క రోజుకు హైకోర్టు ధర్మాసనం పొడిగించింది. ఈనెల 31న నాట్ టు అరెస్ట్ పిటిషన్‌పైన అలాగే ఫార్ములా ఈ రేసింగ్‌కు సంబంధించి నమోదైన కౌంటర్‌పై కూడా హైకోర్టు పూర్తి స్థాయిలో విచారణ జరపనుంది. ఇప్పటి వరకు ఫార్ములా ఈరేస్ వ్యవహారానికి సంబంధించి సుదీర్ఘంగా వాదనలు వినిపించిన తర్వాత కేటీఆర్‌కు హైకోర్టు స్వల్ప ఊరటనిచ్చింది. అయితే దాన్ని కూడా ఎత్తివేయాలని, పూర్తి స్థాయిలో విచారణ జరపాలని ఏసీబీ పిటిషన్‌లో పేర్కొంది. ఈ సమయంలో కేటీఆర్‌కు బెయిల్ మంజూరు చేసినా, రిలీఫ్ ఇచ్చినా, నాట్ టు అరెస్ట్ ఇచ్చినా విచారణకు ఇబ్బందికర వాతావరణం ఉంటుందని ఏసీబీ వెల్లడించింది. నాట్ టు అరెస్ట్‌ను ఎత్తివేయాలని ఏసీబీ మరో పిటిషన్‌ను వేసింది. ఆ పిటిషన్‌కు సంబంధించి ప్రతివాదిగా కేటీఆర్‌ను చేర్చారు. దీంతో కేటీఆర్ కౌంటర్ దాఖలు చేయాల్సి ఉంటుంది. డిసెంబర్ 31న ఫార్ములా ఈ కార్ రేస్‌పై ప్రభుత్వం వేసిన పిటిషన్‌పైన వాదనలు కొనసాగుతాయి. అలాగే నాట్ టు అరెస్ట్‌పై కేటీఆర్ కౌంటర్ దాఖలు చేసిన తర్వాత వాదనలు జరుగనున్నాయి. ఈ రెండు అంశాలపై డిసెంబర్ 31న ఇరువర్గాల వాదనలు విన్న తర్వాత తెలంగాణ హైకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకోబోతుంది అనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

# నిమ్స్‌లో ఓపీ సేవలు బంద్




**హైదరాబాద్, డిసెంబర్ 27(శాసనసభ):** భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి దేశమంతా నివాళులర్పిస్తోంది. హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రి కూడా మన్మోహన్‌సింగ్‌కు నివాళు లర్పించింది. అయితే మాజీ ప్రధాని మృతికి నివాళిగా శుక్రవారం ఓపీ(ఔట్ పేషెంట్) సేవలను నిలిపివేస్తున్నట్లు నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఎన్ బీరప్ప ప్రకటించారు. కేవలం ఎమర్జెన్సీ, క్యాజువలిటీ సర్వీసులు మాత్రమే పని చేస్తాయని పేర్కొన్నారు. ఓపీ సాధారణ సేవలు డిసెంబర్ 28 నుంచి అందుబాటులోకి వస్తాయని డాక్టర్ బీరప్ప స్పష్టం చేశారు. ఓపీ సేవలను ఆకస్మికంగా నిలిపివేయడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన తాము ఎక్కడ చూయించుకోవాలని ఆందోళన వ్యక్తం చేశారు. ఓపీ సేవలు బంద్ చేస్తున్నట్లు ఎలాంటి ప్రకటన చేయకపోవడం, ఇక్కడికి వచ్చాక సేవలు నిలిపివేసినట్లు తెలియడంతో రోగులు, వారి అటెండర్లు నిమ్స్ డాక్టర్లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అల్లు అర్జున్‌పై బచ్చన్ ప్రశంసలు

## ఆయనతో నన్ను పోల్చకండి

## కౌన్‌బనేగా కరోడ్‌పతిలో అమితాబ్ వ్యాఖ్యలు



**ముంబై,డిసెంబర్27(శాసనసభ):** 'పుష్ప2'తో టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు. తాజాగా ఈ హీరోపై బాలీవుడ్ స్టార్ హీరో అమితాబ్ బచ్చన్ మరోసారి ప్రశంసలు కురిపించారు. బన్నీ గొప్ప ప్రతిభావంతుడని పేర్కొన్నారు. 'కౌన్ బనేగా కరోడ్‌పతి'లో ఓ కంటెస్టెంట్‌తో అల్లు అర్జున్ గురించి బిగ్ బీ మాట్లాడారు. అమితాబ్ బచ్చన్ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న షో 'కౌన్ బనేగా కరోడ్‌పతి'. ప్రస్తుతం దీని 16వ సీజన్ ప్రసారమవుతోంది. దీని తాజా ఎపిసోడ్‌కు కోల్‌కతాకు చెందిన ఓ గృహిణి కంటెస్టెంట్‌గా వచ్చారు. ఆమె మాట్లాడుతూ.. తనకు అల్లు అర్జున్, అమితాబ్ అంటే ఎంతో ఇష్టమని చెప్పారు. దీనిపై అమితాబ్ స్పందిస్తూ.. 'అల్లు అర్జున్ తనకు వచ్చిన గుర్తింపులన్నిటికీ పూర్తి అర్హుడు. నేను కూడా అతడికి వీరాభిమానిని. ఇటీవల బన్నీ నటించిన 'పుష్ప: ది రూల్' విడుదలై మంచి విజయం సాధించింది. మీరు ఇంకా ఆ సినిమాను చూడకపోతే వెంటనే చూడండి. అతడు గొప్ప ప్రతిభావంతుడు. అతడితో నన్ను పోల్చొద్దు' అంటూ సరదాగా చెప్పారు. దీనికి ఆ కంటెస్టెంట్ స్పందిస్తూ.. 'కొన్ని సన్నివేశాల్లో మీ ఇద్దరి మేనరిజం ఒకేలా ఉంటుంది. ఈ షో వల్ల మిమ్మల్ని కలిశాను. ఏదోఒకరోజు అల్లు అర్జున్‌ను చూస్తే నా కల నెరవేరుతుంది' అని చెప్పారు. ఇక 'పుష్ప 2' ప్రచారంలో భాగంగా ముంబయిలో ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో బన్నీ మాట్లాడుతూ.. అమితాబ్ అంటే తనకు ఎంతో ఇష్టమన్నారు. ఆయన ఎన్నో సంవత్సరాల నుంచి ఇండస్ట్రీలో స్టార్‌గా ఉన్నారని.. ఎంతోమంది నటీనటులకు ఆయన స్ఫూర్తి అని చెప్పారు. అమితాబ్ సినిమాలు చూస్తూ పెరిగానన్నారు. ఆయన స్ఫూర్తితోనే తాను ముందుకువెళ్తున్నట్లు చెప్పిన విషయం తెలిసిందే. దీనికి సంబంధించిన వీడియో షేర్ చేసిన అమితాబ్.. అల్లు అర్జున్ పనితీరుకు తాను అభిమానినని పోస్ట్ పెట్టారు. ఎన్నో మంచి విజయాలు అందుకోవాలని కోరారు. దీనికి బన్నీ రిప్లై పెడుతూ.. 'మీరు మా సూపర్ హీరో. మీనుంచి ఇలాంటి ప్రశంసలు నమ్మలేకపోతున్నా. నాపై మీకున్న ప్రేమకు ధన్యవాదాలు' అని పేర్కొన్నారు.

# అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్ విచారణ

## సోమవారానికి వాయిదా వేసిన కోర్టు

## వర్చువల్‌గా పాల్గొన్న బన్నీ



**హైదరాబాద్,డిసెంబర్27(శాసనసభ):** నటుడు అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్‌పై విచారణను నాంపల్లి కోర్టు సోమవారానికి వాయిదా వేసింది. బెయిల్ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయడానికి పోలీసులు సమయం కోరారు. సంధ్య థియేటర్ ఘటనలో నాంపల్లి కోర్టులో జరిగిన విచారణకు వర్చువల్‌గా అల్లు అర్జున్ హాజరయ్యారు. విచారణను జనవరి 10కి నాంపల్లి కోర్టు వాయిదా వేసింది. గతంలో అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. రిమాండ్ గడువు ముగియడంతో కోర్టు ముందుకు అల్లు అర్జున్ హాజరయ్యారు. డిసెంబర్ 4న ఆర్ టిసి క్రాస్ రోడ్డులో సంధ్య థియేటర్ లో పుష్ప 2 సినిమా విడుదల కావడంతో పాటు హీరో అల్లు అర్జున్ అక్కడికి రావడంతో తొక్కిసలాట జరిగి రేవతి అనే మహిళ మృతి చెందిన విషయం తెలిసిందే. మొత్తంగా టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్ విచారణ సోమవారానికి వాయిదా పడింది. ప్రస్తుతం మధ్యంతర బెయిల్ మీద బయట ఉన్న అల్లు అర్జున్ రెగ్యూలర్ బెయిల్ పిటిషన్ కోసం నాంపల్లి కోర్టులో పిటిషన్ వేశారు. మరోవైపు రెండు వారాల జ్యుడీషియల్ రిమాండ్ గడువు సైతం పూర్తి కావడంతో హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చిన విషయాన్ని నాంపల్లి కోర్టుకు తెలిపారు. రెగ్యూలర్ బెయిల్ పిటిషన్ కోసం అల్లు అర్జున్ తరఫున ఆయన లాయర్లు కోర్టులో పిటిషన్ వేశారు. నాంపల్లి కోర్టు ఈ పిటిషన్ విచారణ స్వీకరించింది. కోర్టులో విచారణ ప్రారంభం కాగా, కౌంటర్ ధాఖలు చేసేందుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సమయం కోరారు. దాంతో నాంపల్లి కోర్టు తదుపరి విచారణ వచ్చే సోమవారానికి వాయిదా వేసింది. అల్లు అర్జున్ నేరుగా కాకుండా వర్చువల్ గా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణకు హాజరయ్యారు. మొదట అల్లు అర్జున్ విచారణకు వస్తారని నాంపల్లి కోర్టు వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అయితే వర్చువల్‌గా హాజరు అవుతారని ఆయన తరఫున లాయర్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లగా, అల్లు అర్జున్ అభ్యర్థనను కోర్టు మన్నించింది. నాంపల్లి కోర్టు విధించిన జ్యుడీషియల్ రిమాండ్ గడువు నేటితో ముగియనుందని విచారణ జరిపారు. పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా డిసెంబర్ 4వ తేదీన సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ చనిపోగా, ఆమె కుమారుడు కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. థియేటర్ వద్ద తొక్కిసలాట కేసు విచారణనూ సైతం నాంపల్లి కోర్టు వాయిదా వేసింది. జనవరి 10వ తేదీన తదుపరి విచారణను చేపట్టనున్నట్లు కోర్టు వెల్లడించింది. అల్లు అర్జున్ రిమాండ్ పై సైతం అదేరోజు విచారణ జరగనుంది.

# కానిస్టేబుల్ వేధింపులు

## పిహెచ్‌డి విద్యార్థి బలవన్మరణం

## కేసు నమోదు చేసి పోలీసుల దర్యాప్తు



**హైదరాబాద్,డిసెంబర్27(శాసనసభ):** కానిస్టేబుల్ వేధింపులు భరించలేక పరిశోధక విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం రేపింది. ఈ ఘటన నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో కలకలం రేపింది. ఉద్యోగం ఇప్పిస్తానని తండ్రి తీసుకున్న డబ్బు తిరిగివ్వాలని వేధించడంతో మనస్తాపానికి గురైన దీప్తి ఉరేసుకుని బలవన్మరణాని పాల్పడింది. ఈ కేసులో సంగీతరావు, అనిత, ఆమె తండ్రి సోమయ్యను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అనిత భర్త అనిల్, సైదులు పరారీలో ఉన్నట్టు పోలీసులు తెలిపారు. నాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఘటన వివరాలిలా ఉన్నాయి. నాచారంలోని బాపూజీనగర్ సరస్వతీకాలనీకి చెందిన పులివర్తి దీప్తి(28) హబ్సిగూడలోని ఐఐసీటీ(ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ)లో ప్రాజెక్టు అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. దీప్తి తండ్రి సంగీతరావు ఐఐసీటీలో పనిచేసి పదవీ విరమణ పొందారు. సంగీతరావుకు డీజీపీ కార్యాలయంలో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న బెల్లా అనిల్‌తో పరిచయముంది. సంగీతరావు.. అనిల్ భార్య అనితకు ఐఐసీటీలో ఉద్యోగం ఇప్పిస్తానని రెండేళ్ల క్రితం రూ.15 లక్షలు తీసుకున్నాడు. ఈ ఏడాది సెప్టెంబరు వరకూ ఉద్యోగం ఇప్పించలేదు. దీంతో అనిల్ తన డబ్బు తిరిగివ్వాలని దీప్తిని అడిగేవాడు. డబ్బు తన తండ్రి తీసుకున్నాడని, ఆయన తమతో చాలా ఏళ్ల నుంచి కలిసి ఉండడం లేదని సమాధానం చెప్పింది. అనిల్ పట్టించుకోకుండా తన భార్యతో నాచారం ఠాణాలో ఫిర్యాదు చేయించాడు. దీప్తి, సంగీతరావు మీద ఛీటింగ్ కేసు నమోదైంది. అనిల్, అనిత న్యాయస్థానంలో సివిల్ దావా కూడా వేశారు. మనస్తాపానికి గురైన దీప్తి బుధవారం రాత్రి 10 గంటల సమయంలో చున్నీతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. తల్లి వచ్చి చూసేసరికి అప్పటికే మరణించింది. ఫోన్ తనిఖీ చేస్తే.. సెల్ఫీ వీడియో ఉంది. నాచారం పోలీసులు అనిత, అనిల్, సోమయ్య, సైదులు మీద కేసు నమోదు చేశారు. 'నా మరణానికి అనిల్, ఆయన భార్య అనిత, ఆమె తండ్రి సోమయ్య కారణం. నాన్న డబ్బు తీసుకుంటే నామీద నకిలీకేసు నమోదు చేయించి జీవితాన్ని నాశనం చేశారు. ఈ కేసుల మీద పోరాడే స్థోమత లేదు. నా మరణంతోనైనా కుటుంబానికి న్యాయం జరుగుతుంది. నా చావుకు కారణమైన వాళ్లకు శిక్షపడాలి. నా మృతదేహాన్ని వైద్య పరిశోధనకు ఇచ్చేయండి' అని కన్నీరు పెట్టుకుంటూ సెల్ఫీ వీడియో చిత్రీకరించింది. దీప్తి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆస్తికోసమే పర్లయ్య హత్య

## కేసును ఛేదించిన పశ్చిమ పోలీసులు

## వివరాలు వెల్లడించిన ఎస్పీ నయీం అస్మీ



**ఏలూరు,డిసెంబర్27(శాసనసభ):** పశ్చిమ గోదావరి జిల్లాలో సంచలనం సృష్టించిన చెక్కపెట్టెలో మృతదేహం కేసు పోలీసులు ఛేదించారు. ఆస్తికోసమే పర్లయ్యను హత్య చేసినట్లు గుర్తించారు. ఈ కేసులో దర్యాప్తు పూర్తయిందని ఎస్పీ నయీం అస్మీ తెలిపారు. ఈనెల 19న సమాచారం రాగానే ఉండి మండలం యండగండిలోని ఘటనాస్థలికి వెళ్లి దర్యాప్తు మొదలుపెట్టామన్నారు. ఈ కేసులో శ్రీధర్ వర్మ, అతడి రెండో భార్య రేవతి, ప్రియురాలు సుష్మ పాత్ర ఉన్నట్లు తేల్చామని చెప్పారు. మీడియా సమావేశం ఏర్పాటు చేసి కేసు వివరాలను ఎస్పీ వెల్లడించారు. 'మృతదేహం ఎలా వచ్చిందనే కోణంలో దర్యాప్తు ప్రారంభించాం. రంగరాజు కుమార్తెలు తులసి, రేవతి మధ్య గొడవలు ఉన్నాయి. రేవతికి 2016లో శ్రీధర్ వర్మతో వివాహం జరిగింది. తులసిని భర్త వదిలేయడంతో పుట్టింటికి వచ్చి ఉంటోంది. రంగరాజుకి 2.5ఎకరాల పొలం, కొంత స్థలం, బంగారం ఉన్నాయి. రంగరాజు ఆస్తి కోసం కుట్ర పన్నిన వర్మ.. తులసి అవసరాన్ని ఆసరాగా చేసుకుని ఈ కుట్రలో ఇరికించాలని చూశాడు. క్షత్రియ సేవా సమితి పేరిట తులసి ఇంటి నిర్మాణానికి సహకరిస్తున్నట్లు కొన్నాళ్లు వర్మ, రేవతి నాటకమాడారు.ఈ క్రమంలో కొన్నిరకాల వస్తువులను శ్రీధర్‌వర్మ పంపారు. డిసెంబర్ 19న పర్లయ్య మృతదేహం పంపించారు. డెడ్‌బాడీతో తులసిని భయపెట్టి.. ఆస్తి జోలికి రాకుండా చేయడమే లక్ష్యంగా వర్మ ఈ పన్నాగం పన్నాడు. పర్లయ్యను పట్టించుకునే వారు లేకపోవడంతో ఆయనను చంపేశారు. సుష్మకి చెందిన పొలంలో హత్య చేశారు. తాగి ఉన్న సమయంలో నైలాన్ తాడుతో కట్టి చంపారు. పర్లయ్యకు ముందు మరో వ్యక్తిని చంపాలని వర్మ ప్లాన్ చేశాడు. చెక్కపె÷–టటె పార్సిల్‌లో మృతదేహం ఇంటికి రావడంతో తులసి తొలుత భయభ్రాంతులకు గురైనా.. పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహం ఎక్కడి నుంచి వచ్చిందన్న కోణంలో విచారించగా అసలు నిందితుడు శ్రీధర్ వర్మ పాత్ర బయటపడింది. నిందితుడిని మచిలీపట్నం సమీపంలో అరెస్టు చేశాం. మామ ఆస్తి, అందులో తులసికి చెందాల్సిన వాటాపై కన్నేసి ఈ పథకం రచించినట్లు విచారణలో వర్మ తెలిపాడు. అతడిని ఏం చేసినా అడిగే వారు ఉండరనే తమ కుట్రలో పావుగా వాడుకుని బలిచేశారు. జూన్ నుంచి ఈ కేసుకు కుట్ర పన్నారు 100 మంది పోలీసు సిబ్బంది ఈ కేసు దర్యాప్తులో పాల్గొన్నారు' అని ఎస్పీ వివరించారు.

# మన్మోహన్ మృతికి కాంగ్రెస్ సంతాపం

## వారంపాటు రాజకీయకార్యకలాపలకు దూరం

## పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ వెల్లడి



**హైదరాబాద్,డిసెంబర్27(శాసనసభ ) :** మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతితో వారం రోజుల పాటు సంతాప దినాలుగా కాంగ్రెస్ ప్రకటించింది. ఇప్పటికే రాష్ట్రంలో ప్రభుత్వం కార్యాలయాలకు, విద్యాసంస్థలకు శుక్రవారం సెలవును ప్రకటించారు. నేటి కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాలతో పాటు జనవరి 3వ తేదీ వరకు అన్ని రాజకీయ కార్యక్రమాలు రద్దు చేస్తున్నట్లు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మన్మోహన్ సింగ్ మృతికి ఆయన సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని పేర్కొన్నారు. మన్మోహన్ సింగ్ ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో అనేక ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ సద్గుణం, నిష్కళంకమైన చిత్తశుద్ధి ఉన్న వ్యక్తి అని అన్నారు. నవ భారతదేశానికి నిజమైన వాస్తుశిల్పిలలో డాక్టర్ మన్మోహన్ సింగ్ ఒకరని అన్నారు. భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం వార్త తనను తీవ్ర దిగ్భ్రాం÷–రతికి గురిచేసినట్లు తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావిగా ఆయన్ను కొనియాడారు. కేంద్ర ఆర్థిక మంత్రిగా మన్మోహన్ చేసిన సేవలు దేశం ఎన్నటికీ మరిచిపోదన్నారు. నిజాయితీ, మంచితనం, సమర్థవంతంగా పని చేయడంలాంటివి మన్మోహన్ సింగ్ ను చూసి నేర్చుకోవాలన్నారు.

# రైలు పట్టాల మీద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం



**వరంగల్, డిసెంబర్ 27(శాసనసభ ):** వరంగల్ కాజీపేట రైల్వే స్టేషన్ల మధ్య ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. దర్గా రైల్వే గేటు వద్ద 40 ఏండ్ల వ్యక్తి డెడ్ బాడీ లభ్యమైనట్లు రైల్వే పోలీసులు వెల్లడించారు. అయితే శుక్రవారం ఉదయం ఈ మార్గం గుండా వెళ్తున్న గూడ్స్ రైలుకు ఎదురుగా వెళ్లి.. ఆ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. మృతుడు బ్లూ కలర్ ప్యాంట్, తెలుపు రంగు షర్ట్ ధరించాడని పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం డెడ్ బాడీని వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించామన్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# వారం రోజుల పాటు దేశవ్యాప్తంగా సంతాపదినాలు

# అన్ని అధికారిక కార్యక్రమాలు రద్దు

- మాజీ ప్రధానికి రాష్ట్రపతి, ప్రధాని ఇతర నేతల అంజలి
- మన్మోహన్ సింగ్ ఇంటికి సోనియా, రాహుల్, ఖర్గేలు
- హస్తినకు వెళ్లనున్న చంద్రబాబు, రేవంత్ రెడ్డి
- నేడు ఎఐసిసి కార్యాలయంలో మన్మోహన్ సింగ్ బౌతిక కాయం
- ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినేట్ లో ఘనంగా నివాళి




















**శాసనసభ / హైదరాబాద్ ప్రతినిధి :** మాజీ ప్రధాని, ప్రముఖ ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ పార్థివ దేహాన్ని నేటి ఉదయం హాస్పటల్ నుంచి ఇంటికి తీసుకొచ్చారు.. దీంతో ఆయన ఇంటికి పలువురు రాజకీయ నేతలు, ఇతరులు వెళ్లి నివాళులర్పిస్తున్నారు. ముందుగా రాష్ట్రపతి ముర్ము నేటి ఉదయాన్నే మన్మోహన్ ఇంటికి వెళ్లి సింగ్ భౌతికకాయంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళు లర్పించారు. ఇక ప్రధాని మోదీ సైతం ఆయన భౌతికకాయం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి అంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు. మన్మోహన్ సింగ్ భార్యకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మోదీతో పాటు అమిత్ షా, జేపీ నడ్డా సహా పలువురు కేంద్ర మంత్రులు కూడా మాజీ ప్రధానికి నివాళులర్పించారు.

**రాహుల్, సోనియాలు కూడా**

కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే సోనియా గాంధీ , రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీ వాద్రా, రాబర్ట్ వాద్రా ఇవాళ ఉదయం మన్మోహన్ నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన భౌతికకాయం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి అంజలి ఘటించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా దేశానికి మన్మోహన్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

**నేడు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు**

మాజీ ప్రధాని అంత్యక్రియలను పూర్తి అధికార లాంఛనాలతో రేపు నిర్వహించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే వెల్లడించింది.

ఇక మన్మోహన్ మృతికి సంతాప సూచకంగా 7 రోజుల సంతాప దినాలను ప్రకటించింది కేంద్రం. దీంతో ఈ వారం రోజుల పాటు అన్ని అధికారిక ప్రారంభోత్సవాలు, శంకు స్థాపనలు వాయిదా పడ్డాయి. రాష్ట్రపతి భవన్ సహా అన్ని ప్రభుత్వ భవనాలపై జాతీయ పతాకాన్ని సగానికి అవనతం చేశారు. నేడు అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు ప్రకటించారు. అలాగే విద్యా సంస్థలను కూడా సంతాప సూచకంగా మూసివేశారు.

**కేంద్ర కేబినెట్ సంతాపం**

ప్రధాని మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్ మన్మోహన్ సింగ్ కు నివాళులర్పించింది.. ఆయన దేశానికి సేవలను స్మరించుకుంది.. ఆర్థికపురోభివృద్ధికి ఆయన వేసిన బాటలే భారత్ ను నెంబర్ స్థానానికి నడిపిస్తున్నదంటూ మంత్రి వర్గం పేర్కొంది.. ఆయన లేని లోటు ఎవరూ తీర్చ లేనిదని కేబినేట్ తన సంతాప సందేశంలో పేర్కొంది%ౖ

**కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మన్మోహన్ బౌతికకాయం**

కాంగ్రెస్ పార్టీ కీలక నేత మన్మోహన్ మరణంతో కాంగ్రెస్ పార్టీ కూడా ఏడు రోజులపాటు కార్యక్రమాలన్నింటినీ రద్దు చేసుకున్నది. ఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంపైనా జాతీయ జెండాను సగానికి అవనతం చేశారు.. బెలగావిలో జరుగుతున్న సిడబ్ల్యుసి సమావేశంలో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.. ఇక రేపు ప్రజల సందర్శనార్థం మన్మోహన్ సింగ్ బౌతికకాయాన్ని ఎఐసిసి ప్రధాన కార్యాలయంలో ఉంచనున్నారు.. ఇక మన్మోహన్ సింగ్ అంతిమయాత్రలో కాంగ్రెస్ అగ్రనేతలతో పాటు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొననున్నారు..

**చంద్రబాబు,రేవంత్, భట్టి నివాళి .**

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి నివాళులు అర్పించారు.

చంద్రబాబుతో పాటు కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీ ఎంపీలు కేశినేని చిన్ని, డాక్టర్ బైరెడ్డి శబరి కూడా మన్మోహన్ సింగ్ కు నివాళులు అర్పించారు. అలాగే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలు కూడా మన్మోహన్ సింగ్ బౌతికకాయంపై పుష్ప గుచ్చలు ఉంచి నివాళులర్పించారు.

## 2025లో తెలంగాణ ప్రభుత్వ సెలవులు ఇవే

2024 ఏడాదికి గుడ్‌బై చెప్పే టైమొచ్చింది. మరో నాలుగు రోజుల్లో 2025 సంవత్సరంలోకి అడుగుపెట్టబోతున్నాం. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం ఈ 2025 ఏడాదికి సంబంధించిన సాధారణ, ఐచ్ఛిక సెలవుల జాబితాను శుక్రవారం విడుదల చేసింది.

కొత్త ఏడాది సందర్భంగా జనవరి 1న ప్రభుత్వం సెలవుగా ప్రకటించింది. ఇందుకు బదులుగా ఫిబ్రవరి 08న రెండో శనివారాన్ని పనిదినంగా పేర్కొంటూ ఉత్తర్వులు ఇచ్చింది. వచ్చే ఏడాది మొత్తం 50 సెలవులు కాగా.. అందులో సాధారణ సెలవులు 27, ఐచ్ఛిక సెలవులు 23 ఇస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

**సెలవుల వివరాలు:**

1. ఆంగ్ల నూతన సంవత్సరం 01-01-2025 బుధవారం
2. భోగి 13-01-2025 సోమవారం
3. సంక్రాంతి/పొంగల్ 14-01-2025 మంగళవారం
4. గణతంత్ర దినోత్సవం(రిపబ్లిక్ డే) 26-01-2025 ఆదివారం
5. మహా శివరాత్రి 26-02-2025 బుధవారం
6. హోళి 14-03-2025 శుక్రవారం
7. ఉగాది 30-03-2025 ఆదివారం
8. ఈద్ ఉల్ ఫితర్(రంజాన్) 31-03-2025 సోమవారం
9. రంజాన్(మరుసటి రోజు) 01-04-2025 మంగళవారం
10. బాబూ జగ్జీవన్ రామ్ జయంతి 05-04-2025 శనివారం
11. శ్రీరామ నవమి 06-04-2025 ఆదివారం
12. డా. బీఆర్ అంబేద్కర్ జయంతి 14-04-2025 సోమవారం
13. గుడ్ ఫ్రైడే 18-04-2025 శుక్రవారం
14. ఈదుల్ ఆజ్ హా(బక్రీద్) 07-06-2025 శనివారం
15. షాహదత్ ఇమామ్ హుస్సేన్(ఆర్.ఏ) 10వ మోహరం 06-07-2025 ఆదివారం
16. బోనాలు 21-07-2025 సోమవారం
17. స్వాతంత్ర్య దినోత్సవం 15-08-2025 శుక్రవారం
18. శ్రీకృష్ణ జన్మాష్టమీ(శ్రీవైష్ణవ ఆగమం ప్రకారం) 16-08-2025 శనివారం
19. వినాయక చవితి 27-08-2025 బుధవారం
20. ఈద్ మిలాద్ ఉన్ నబీ 05-09-2025 శు క్రవారం
21. బతుకమ్మ(ప్రారంభం రోజు) 21-09-2025 ఆదివారం
22. మహాత్మ గాంధీ జయంతి/విజయ దశమి 02-10-2025 గురువారం
23. విజయ దశమి (మరుసటి రోజు) 03-10-2025 శుక్రవారం
24. దీపావళి 20-10-2025 సోమవారం
25. కార్తిక పౌర్ణమి/గురునానక్ జయంతి 05-11-2025 బుధవారం
26. క్రిస్మస్ 25-12-2025 గురువారం
27. క్రిస్మస్(బాక్సింగ్ డే) మరుసటి రోజు 26-12-2025 శుక్రవారం.

## కేటీఆర్‌కు హైకోర్టులో ఊరట



**శాసనసభ / హైదరాబాద్ :** హైదరాబాద్ ఫార్ములా ఈ కార్ రేసు వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై కేసు నమోదైన విషయం తెలిసిందే. తాజాగా, ఈ వ్యవహారంలో కేటీఆర్‌కు హైకోర్టులో స్వల్ప ఊరట లభించింది.ఆయనను అరెస్ట్ చేయవద్దన్న ఉత్తర్వులను డిసెంబర్ 31 వరకు పొడిగించింది. కేటీఆర్ దాఖు చేసిన క్వాష్ పిటిషన్‌పై శుక్రవారం హైకోర్టు విచారించింది.ఈ క్రమంలో హైకోర్టు ఆదేశం మేరకు ఏసీబీ కౌంటర్ దాఖలు చేసింది. కేటీఆర్‌ను అరెస్ట్ చేయొద్దంటూ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలంటూ మరో పిటిషన్ దాఖలు చేసింది. ఏసీబీ కౌంటర్‌పై కేటీఆర్ తరపు న్యాయవాదులు కౌంటర్ దాఖలు చేశారు.శు క్రవారం జరిగిన విచారణ సందర్భంగా పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శికౌంటర్ దాఖలు చేశారా? అని కోర్టు ప్రశ్నించింది. ఏసీబీ దాఖలు చేసిన కౌంటర్‌నే దాన కిశోర్ కౌంటర్‌గా పరిగణలోకి తీసుకోవాలా? అని అదనపు అడ్వకేట్ జనరల్ ను కోర్టు ప్రశ్నించింది. దీంతో కౌంటర్ పై నిర్ణయాన్ని తెలిపేందుకు అదనపు అడ్వకేట్ జనరల్ రజనీకాంత్ రెడ్డి సమయం కోరారు.ఈ నేపథ్యంలో డిసెంబర్ 30వ తేదీ వరకు అరెస్ట్ చేయొద్దంటూ జారీ చేసిన ఉత్తర్వులను తదుపరి విచారణ వరకు పొడిగించాలని కేటీఆర్ తరపు న్యాయవాదులు కోరడంతో న్యాయమూర్తి అంగీకరించి 31వ తేదీ వరకు పొడిగించారు. తదుపరి విచారణను కూడా హైకోర్టు ధర్మాసనం అదే తేదీ వరకు విచారణను కూడా వాయిదా వేసింది. కాగా, కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్ పై డిసెంబర్ 20న హైకర్టులో విచారణ జరిగింది. అప్పుడు హైకోర్టు ఈ నెల 30 వరకు అరెస్ట్ చేయొద్దని ఆదేశించింది.

## శంషాబాద్‌లో ఎక్సైజ్ పోలీసుల దాడులు



శాసనసభ / హైదరాబాద్ :శంషాబాద్‌లో ఎక్సైజ్ పోలీసు ల దాడులలో భారీగా డ్యూటీ ఫ్రీ లిక్కర్ మద్యం పట్టుబడింది.దాడులలో రూ. 15 లక్షల విలువైన డ్యూటీ ఫ్రీ లిక్కర్ స్వాధీనం చేసుకున్నారు.పట్టుబడిన నలుగురు నిందితుల్లో రాజీవ్ గాంధీ ఎయిర్ పోర్టు పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ జెమ్యా నాయక్, హెూంగార్డు లింగయ్యలు కూడా ఉండటం గమనార్హం. మరో వ్యక్తి పరారీలో ఉన్నారు.నిందితుల నుంచి 3 కార్లు, 50 మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకున్నారు. విమానాశ్రయంలో లభించే డ్యూటీ ఫ్రీ లిక్కర్ విదేశీ మద్యంతో నిందితులు తమ అక్రమ దందా సాగిస్తున్నట్లుగా ఎక్సైజ్ పోలీసులు గుర్తించారు.

## ఢిల్లీలో మన్మోహన్ సింగ్ భౌతికకాయానికి నివాళులు అర్పించిన ఏపీ సీఎం చంద్రబాబు

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి నివాళులు అర్పించారు. చంద్రబాబుతో పాటు కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీ ఎంపీలు కేశినేని చిన్ని, డాక్టర్ బైరెడ్డి శబరి కూడా మన్మోహన్ సింగ్ కు నివాళులు అర్పించారు. అనంతరం, మన్మోహన్ కుటుంబ సభ్యులను చంద్రబాబు పరామర్శించారు.అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ, దేశం గొప్ప ఆర్థిక సంస్కర్తను కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు. దేశానికి మన్మోహన్ అవిశ్రాంతంగా సేవలందించారని, ఆయన మరణం ఎంతో బాధాకరమని పేర్కొన్నారు. మన్మోహన్ తన సుదీర్ఘ ప్రస్థానంలో అనేక ఉన్నత పదవులు చేపట్టారని, ఆయా పదవులను సమర్థవంతంగా నిర్వర్తించారని కీర్తించారు. దూరదృష్టితో ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చారని చంద్రబాబు కొనియాడారు. ఉపాధి హామీ, ఆధార్, ఆర్టీఐ, విద్యా హక్కు చట్టం తీసుకువచ్చారని వెల్లడించారు.

## తిరుమలలో తెలంగాణ భక్తులు నిర్లక్ష్యానికి గురవుతున్నారు: కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు

ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ... తిరుమలలో తెలంగాణ భక్తుల పట్ల నిర్లక్ష్యం చూపుతున్నారన్నారు.తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు ఇచ్చే సిఫార్సు లేఖలను టీటీడీ స్వీకరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ భక్తుల గురించి ఏపీ ప్రభుత్వంతో మంతనాలు జరుపుతున్నట్లు చెప్పారు. సీఎం చంద్రబాబుతో మాట్లాడగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. తెలంగాణ భక్తులకు టీటీడీ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.అప్పుడు దురదృష్టం వల్ల తెలంగాణ శ్రీశైలాన్ని కోల్పోయిందన్నారు. తెలంగాణ నుంచి టీటీడీకి అధిక రాబడి వస్తున్నట్లు చెప్పారు. టీటీడీ తెలంగాణలో ధర్మప్రచారానికి నిధులు కేటాయించాలని కోరారు. తెలంగాణలో దేవాలయాలు, కల్యాణ మండపాల నిర్మాణానికి టీటీడీ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## నోరు తెరిస్తే సీఎం రేవంత్‌వి పచ్చి అబద్ధాలు

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొన్న ఓ కార్యక్రమంలో 'సీతక్క' పేరు వినిపించింది. ఓ బీసీ సంఘం నేత 'సీతక్క' పేరు పలకడంతో కవిత నవ్వేశారు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఎమ్మెల్సీ కవిత బంజారాహిల్స్‌లోని తన నివాసంలో నేడు తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో 40 బీసీ సంఘాలతో సమావేశమయ్యారు.ఈ సమావేశంలో ఒక్కో నేత మాట్లాడుతున్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఓ సిక్కు సంఘం నేత కూడా మాట్లాడారు. "సభ ఏర్పాటు చేసిన మా సీతక్కకు నమస్కారం" అంటూ ఆ సిక్కు సంఘం నేత ఒకింత తడబాటుకు గురయ్యారు. దీంతో కవిత సహా కార్యక్రమంలోని వారంతా నవ్వేశారు. ఆ వెంటనే పొరపాటును సరిదిద్దుకున్నారు. "సారీ కవితక్క" అంటూ తిరిగి ప్రసంగం కొనసాగించారు.

## కేటీఆర్‌ను 31 వరకు అరెస్టు చేయొద్దు.. తాజాగా హైకోర్టు ఉత్తర్వులు

ఫార్ములా ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది.హైకోర్టు ఆదేశం మేరకు ఏసీబీ కౌంటర్ దాఖలు చేసింది. కేటీఆర్‌ను అరెస్టు చేయకుండా జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని ఏసీబీ కోరింది. కేటీఆర్‌ను అరెస్టు చేయొద్దన్న ఉత్తర్వులను ఈ నెల 31వ తేదీ వరకు కోర్టు పొడిగించింది. తదుపరి విచారణను కోర్టు ఈ నెల 31వ తేదీకి వాయిదా వేసింది. ఈ నెల 30 వరకు కేటీఆర్‌ను అరెస్టు చేయొద్దని వారం రోజుల క్రితం హైకోర్టు ఏసీబీని ఆదేశించిన సంగతి తెలిసిందే.

## శ్రీవారి దర్శనం... తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై టీటీడీ కీలక నిర్ణయం!

తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను అనుమతించకపోవడాన్ని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌తో పాటు అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు కూడా ఖండించారు. తిరుమల శ్రీవారి దర్శనంలో తెలంగాణ వారికి అన్యాయం జరుగుతోందని ఈరోజు మంత్రి కొండా సురేఖ కూడా వాపోయారు.ఈ క్రమంలో తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖల అంశాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం పునఃపరిశీలిం చింది. తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను అనుమతించాలని టీటీడీ బోర్డులోని మెజార్టీ సభ్యులు కోరారు. దీంతో వారానికి రెండుసార్లు తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను అనుమతించాలని టీటీడీ నిర్ణయించింది.అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

## మన్మోహన్ కు కడసారి వీడ్కోలు పలికిన సోనియా

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్ పర్సన్, రాజ్యసభ సభ్యురాలు సోనియా గాంధీ ఢిల్లీలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ భౌతికకాయానికి నివాళులు అర్పించారు.సోనియా గాంధీ నిన్న అస్వస్థతకు గురయ్యారు. అయితే, పార్టీలో కురువృద్ధుడిగా పేరుగాంచిన మన్మోహన్ సింగ్ తుదిశ్వాస విడిచిన నేపథ్యంలో, ఆమె తన కుటుంబ సభ్యులతో కలిసి నేడు మన్మోహన్ నివాసానికి వచ్చారు. మన్మోహన్ సింగ్ పార్థివదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులు అర్పించారు. మాజీ ప్రధాని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె వెంట తనయుడు రాహుల్ గాంధీ ఉన్నారు.

# మన్మోహన్ సింగ్ సంతకం చేసిన నోట్లు మీ వద్ద ఉన్నాయా?




శాసనసభ / హైదరాబాద్ : ప్రఖ్యాత ఆర్థికవేత్త, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల దేశ ప్రజలు కన్నీటి నివాళి అర్పిస్తోన్నారు. ఏడు రోజుల పాటు సంతాప దినాలుగా పాటించనున్నారు.ఆయన మృతికి సంతాప సూచకంగా తెలంగాణ, కర్ణాటక సహా పలు రాష్ట్రాలు సెలవును ప్రకటించాయి. ఎలాంటి అధికారిక కార్యక్రమాలు, వేడుకలు, ఉత్సవాలను నిర్వహించకూడదని కేంద్రం తెలిపింది.డాక్టర్ మన్మోహన్ సింగ్ గురువారం రాత్రి కన్నుమూశారు. ఆయన వయస్సు 92 సంవత్సరాలు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. వరుసగా రెండుసార్లు ప్రధానమంత్రిగా పని చేశారు మన్మోహన్ సింగ్.తీవ్ర ఆర్థిక సంక్షోభ సమయంలో దేశాన్ని ఒంటిచేత్తో ఒడ్డెక్కించారు. ప్రపంచాన్ని కుదిపేసిన తీవ్ర మాంద్యం పరిస్థితుల్లో దేశ ఆర్థిక వ్యవస్థ చెక్కు చెదరలేదంటే దాని ప్రధాన కారణం మన్మోహన్ సింగ్ అనుసరించిన విధానాలే ప్రధాన కారణం. బ్యాంకింగ్ వ్యవస్థను ధృడంగా ఉంచగలిగారు మన్మోహన్ సింగ్.ఆయన మృతి పట్ల రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి సంతాపం తెలిపారు. ఢిల్లీలో ఆయన నివాసంలో పార్థివదేహానికి నివాళి అర్పించారు. ఈ దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. దేశం గర్వించదగ్గ ప్రధానమంత్రుల్లో ఒకరిగా చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు.రాజకీయాల్లోకి రాకముందు రిజర్వ్ బ్యాంక్ గవర్నర్‌గా పని చేశారు మన్మోహన్ సింగ్. ఆర్బీఐకి 15వ గవర్నర్ ఆయన. 1982 నుంచి 1985 వరకు ఈ స్థానంలో కొనసాగారు. అంతకుముందు ఆర్థిక శాఖ కార్యదర్శిగా వ్యవహరించారు. ప్రధానమంత్రి స్థాయికి ఎదిగిన రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ మరొకరు లేరు.రిజర్వ్ బ్యాంక్ గవర్నర్‌గా ఉన్నప్పుడు బ్యాంకింగ్ సెక్టార్‌లో ప్రవేశపెట్టిన సంస్కరణలు ఎన్నో సత్ఫలితాలను ఇచ్చాయి. ఆర్థిక మాంద్యం ప్రపంచ దేశాలను పట్టి పీడించనప్పటికీ.. దేశ ఆర్థిక వ్యవస్థ మాత్రం చెక్కు చెదరలేదు. దీనికి కారణం బ్యాంకింగ్ సెక్టార్ అత్యంత బలంగా ఉండటమే. రాజకీయాల్లోకి వచ్చిన తరువాత కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా మానవీయ కోణంలో సంస్కరణలను అమలు చేశారు.కాగా రిజర్వ్ బ్యాంక్ గవర్నర్‌గా, ఆర్థిక శాఖ కార్యదర్శిగా మన్మోహన్ సింగ్ సంతకం చేసిన కరెన్సీ నోట్లు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఒక్క రూపాయి మొదలుకుని 100 రూపాయల కరెన్సీ నోటు వరకూ ఆయన సంతకాలు చేశారు. ఒకదాంట్లో గవర్నర్, మరో దాంట్లో ఆర్థిక శాఖ కార్యదర్శి అంటూ డిజిగ్నేషన్లు ఉన్నాయి.

## ఢిల్లీకి బయల్దేరిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

అంత్యక్రియల్లో పాల్గొని మన్మోహన్ సింగ్‌కు బీఆర్ఎస్ నేతలు ఘనంగా వీడ్కోలు పలకనున్నారు.దేశ ఆర్థిక సంస్కరణల ఆర్కిటెక్ట్‌గా మన్మోహన్ సింగ్ దేశానికి అమోఘమైన సేవలందించారని కేసీఆర్ పేర్కొన్నారు. దాంతో పాటు తెలంగాణకు ప్రత్యేకమైన అనుబంధం మన్మోహన్ సింగ్‌తో ఉంది. వారి కేబినెట్‌లో మంత్రిగా పనిచేసిన నాకు వారితో వ్యక్తిగత అనుబంధముంది. వారెంతో స్థితప్రజ్ఞత కలిగిన దార్శనికులు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి రాష్ట్ర ఏర్పాటు దాకా వారందించిన సహకారం తెలంగాణ సమాజం మరువదు. తెలంగాణ కోసం పోరాడుతున్న నాకు, టీఆర్ఎస్ పార్టీకి ప్రతి సందర్భంలో మనోధైర్యాన్ని నింపుతూ వారు అండగా నిలిచారు. వారు ప్రధానిగా ఉన్న సమయంలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందని కేసీఆర్ గుర్తు చేసుకున్నారు.రాష్ట్ర ఏర్పాటులో సానుకూల వైఖరితో నాకు వారందించిన సహకారం మరువలేను. ఈ నేపథ్యంలో తెలంగాణ సమాజానికి అత్యంత ఆప్తుడైన మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళులు అర్పించాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. వారి కడసారి వీడ్కోలు సందర్భంగా అంత్యక్రియల్లో పాల్గొనాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌ను, ఎంపీలను ఆదేశించాను. ఈ మేరకు వారు హాజరుకానున్నారు అని కేసీఆర్ తెలిపారు.

# దేశవ్యాప్తంగా కులగణన

కర్ణాటకలోని బెల్గాంలో గురువారం ప్రారంభమైన సిడబ్ల్యూసి సమావేశంలో పాల్గొన్న సిఎం రేవంత్ మాట్లాడుతూ నియోజక వర్గాల సంఖ్య పెంపు విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగకుం డా జాగ్రత్తగా ముందడుగు వేయాలన్నారు. చట్ట సభల్లో మహిళా బిల్లును కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలోనే ప్రవేశ పెట్టి ఒక కొలిక్కి తెచ్చిన నేపథ్యంలో ఆ బిల్లు పై మనం ఎక్కువగా ప్రచారం చేయాలని సిఎం అన్నారు. బిజెపి మహిళా బిల్లుతో వారికి అనుకూలంగా రిజర్వేషన్లు చేసుకునే అవకాశాలు ఉంటాయని ఆ విషయంలో కాంగ్రెస్ అత్యంత జాగ్రత్తగా వ్యవహారించాలని సిఎం రేవంత్ తెలిపారు.


బిజెపి కుటిల రాజకీయ ఎత్తుగడలకు కులగణన చెంపపెట్టు: పిసిసి అధ్యక్షుడు

టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ సరిగ్గా వంద ఏళ్ల క్రితం ఇదే బెల్గాంలో మహాత్మా గాంధీని సిడబ్ల్యూసి ఏఐసిసి అధ్యక్షుడిగా ఎన్నుకుందని ఆయన తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా గాంధీని ఆచరిస్తున్నారని అందుకు ఆయన చెప్పిన సిద్ధాంతాలు, విధానాలే కారణమని పిసిసి అధ్యక్షుడు తెలిపారు. రాహుల్ గాంధీ ఆలోచనలతో చేపట్టాలని నిర్ణయించిన కులగణనతో దేశంలో విప్లవాత్మకమైన మార్పులు వస్తాయని ఇది దేశం అంత స్వాగతించాల్సిన అంశమని ఆయన పేర్కొన్నారు. కులాల పేరిట, మతాల పేరిట రాజకీయాలు చేస్తూ దేశాన్ని విభజించి పాలిస్తూ రాజకీయ లబ్ధిపొందాలని చూస్తున్న బిజెపి కుటిల రాజకీయ ఎత్తుగడలకు కులగణన చెంపపెట్టు లాంటిదని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణనకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ప్రారంభించిందని, తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని ఆయన తెలిపారు. తెలంగాణ కులగణన అత్యంత పకడ్బందీగా అన్ని వర్గాల ఆలోచనలను స్వీకరించి ఒక అద్భుతమైన ప్రశ్నావళి రూపొందించి సర్వే చేయించడం జరిగిందని, ఇప్పటికే 90 శాతం కులగణన పూర్తయిందని ఆయన పేర్కొన్నారు. బిజెపి రాజ్యాంగాన్ని, చరిత్ర ను తిరగరాయాలని చూస్తుందని ఇలాంటి తరుణంలో దేశానికి సేవలు, త్యాగాలు చేసిన కాంగ్రెస్ చరిత్ర కారుల, త్యాగ పురుషుల జీవితాలను నేటి తరానికి వివరించాలని పిసిసి అధ్యక్షుడు సూచించారు.

## అజర్ బైజాన్ విమాన ప్రమాదానికి ఉక్రెయిన్ కారణం అంటున్న రష్యా

అజర్ బైజాన్ ఎయిర్ లైన్స్ కు చెందిన ప్రయాణికుల విమానం పశ్చిమ కజకిస్థాన్ లో కూలిపోవడం తెలిసిందే. బాకు నుంచి గ్రోజ్నీ వెళుతున్న ఆ విమానంలో మొత్తం 67 మంది ఉండగా, 38 మంది దుర్మరణం పాలయ్యారు. 29 మంది గాయాలతో బయటపడ్డారు.కాగా, ఈ విమాన ప్రమాదానికి ఉక్రెయిన్ కారణమని రష్యా ఆరోపించింది. గ్రోజ్నీ నగరంలో అజర్ బైజాన్ ఎయిర్ లైన్స్ విమానం ల్యాండయ్యే సమయంలో, నగరంపై ఉక్రెయిన్ డ్రోన్లు దాడికి పాల్పడ్డాయని వెల్లడించింది. దాంతో ఆ విమానం గ్రోజ్నీలో ల్యాండ్ కాలేకపోయిందని, ఆ తర్వాత కాసేపటికే కజకిస్థాన్ లో కుప్పకూలి పోయిందని రష్యా పౌర విమానయాన శాఖ చీఫ్ దిమిత్రీ యద్రోవ్ వివరించారు. ఉక్రెయిన్ సైనిక డ్రోన్లు పౌర వ్యవస్థలపైనా ఉగ్రదాడులు చేపడుతున్నాయని యద్రోవ్ పేర్కొన్నారు.ఆ విమానం రాకకు ముందు గ్రోజ్నీ నగరంలో దట్టమైన పొగ అలముకుని ఉందని, ఆ సమయంలో విమానాశ్రయం వద్ద పరిస్థితులు అత్యంత ప్రతికూలంగా ఉన్నాయని తెలిపారు.కూలిపోకముందు అజర్ బైజాన్ విమానం రెండు సార్లు ల్యాండింగ్ కు విఫలయత్నాలు చేసిందని తెలిపారు. దాంతో, రెండు ప్రత్యామ్నాయ ఎయిర్ పోర్టులను అధికారులు సూచించినప్పటికీ ఆ పైలెట్ అక్తావు ఎయిర్ పోర్టులోనే విమానాన్ని దించేందుకు ప్రయత్నించాడని వివరించారు.మరోవైపు, అజర్ బైజాన్ విమానం కూలిపోయిన ఘటనకు రష్యానే బాధ్యత వహించాలని ఉక్రెయిన్ అంటోంది.

## తేలిన డెడ్ బాడీ పార్శిల్ మిస్టరీ-ఇద్దరూ మూడేసి పెళ్లిళ్లు-ఆస్తికోసం శవం పంపి..!



శాసనసభ / హైదరాబాద్ : పశ్చిమగోదావరి జల్లాలో తాజాగా పార్శిల్ బుక్ చేస్తే డెడ్ బాడీ వచ్చిన ఘటనలో మిస్టరీ వీడింది. ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసులు దాదాపు 100 మంది సిబ్బందిని కేటాయించి మరీ ఈ మిస్టరీని ఛేదించారు.ఆస్తి కోసం వదినను భయపెట్టేందుకు ఓ అమాయకుడిని చంపేసి మృతదేహాన్ని పార్శిల్ లో ఆమె ఇంటికి మరిదే పంపాడని పోలీసులు తేల్చారు. ఈ వ్యవహారంలో మొత్తం ముగ్గురిని నిందితులుగా తేల్చారు.రంగరాజు అనే వ్యక్తికి ముగ్గురు కుమార్తెలు ఉండగా.. అందులో తులసి ఇంటికి ఈ శవం పార్శిల్ వచ్చింది. తన చెల్లెలు రేవతిని పెళ్లి చేసుకున్న శ్రీధర్ వర్మ అనే వ్యక్తి తన ప్రియురాలు సుష్మ, భార్యతో కలిసి పర్లయ్య అనే అమాయకుడిని నైలాన్ తాడుతో చంపేసి ఆ శవాన్ని తులసి ఇంటికి పంపారు. చెక్క పెట్టెలో వచ్చిన పార్సిల్ చూసి షాకైన తులసి పోలీసులను ఆశ్రయించగా.. వారు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇవాళ ఆ మిస్టరీ ఛేదించి వివరాలు వెల్లడించారు. ఇందులో శ్రీధర్ వర్మ భార్య తులసి, ప్రియురాలు సుష్మతో పాటు మరో పెళ్లి కూడా చేసుకున్నాడు. అలాగే సుష్మకూ మూడు పెళ్లిళ్లు జరిగాయని తేలింది.ఇంతకీ ఈ పర్లయ్య అనే అమాయకుడిని ఎందుకు చంపారన్నదే అసలు మిస్టరీ. తనకంటూ ఎవరూ లేని పర్లయ్యను శ్రీధర్ వర్మ, భార్య రేవతి, ప్రియురాలు సుష్మ కలిసి చంపేసి దాన్ని వదిన తులసికి పంపారు. తండ్రి రంగరాజు ఆస్తిలో వాటా కోసం తులసి రాకుండా భయపెట్టేందుకే ఈ పని చేసినట్లు వారు దర్యాప్తులో అంగీకరించారు. ముందు ఇల్లు కట్టుకుంటున్న తులసికి క్షత్రియ సేవాసమితి పేరుతో నిర్మాణ సామాగ్రి పంపడం మొదలుపెట్టిన వీరు.. అనంతరం శవం పంపి భయపెట్టాలని చూసారు. కానీ ఆమె భయపడకుండా పోలీసుల్ని ఆశ్రయించడంతో వీరంతా ఇరుక్కున్నారు.

## అయ్యప్ప భక్తులకు బ్యాడ్ న్యూస్.. శబరిమలకు వెళ్లే ప్రత్యేక రైళ్ల రద్దు!



శాసనసభ / హైదరాబాద్ : అయ్యప్ప స్వామి మాల వేసుకున్న అయ్యప్ప భక్తులు శబరిమలకు వెళుతున్నారు. ప్రస్తుతం శబరిమల కు వెళుతున్న భక్తులకు దక్షిణ మధ్య రైల్వే కీలక అలెర్ట్ జారీ చేసింది.శబరిమలకు వెళ్లే 14 ప్రత్యేక రైళ్లను రద్దు చేస్తున్నట్టు ప్రకటించింది. ఇక శబరిమల కు వెళ్లే రైళ్ళను రద్దు చేయడానికి అధికారులు వివిధ రకాల కారణాలను చెబుతున్నారు.

**14 ప్రత్యేక రైళ్ళను రద్దు చేసిన దక్షిణ మధ్య రైల్వే**

మరి ఆ కారణాల విషయానికొస్తే శబరిమల యాత్రికుల సంఖ్య ఎక్కువగా ఉంటుందని భావించిన నేపథ్యంలో ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేశారు అయితే శబరిమలకు వెళ్లే అయ్యప్ప భక్తుల సంఖ్య గణనీయంగా తగ్గడంతో ఎన్ని ప్రత్యేక రైళ్ళు అవసరం లేదని భావించిన దక్షిణ మధ్య రైల్వే 14 ప్రత్యేక రైళ్ళను రద్దు చేస్తున్నట్టు పేర్కొంది.

**శబరిమలకు వెళ్లే రైళ్ళు రద్దు**

డిసెంబర్ జనవరి నెలలో పండుగ సీజన్ కూడా కావడంతో రైలు ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంటుందని భావించిన దక్షిణ మధ్య రైల్వే 120 కి పైగా రైళ్ళను షెడ్యూల్ చేసింది. కానీ ఆశించిన స్థాయిలో డిమాండ్ లేకపోవడంతో శబరిమలకు వెళ్లే 14 రైళ్ళను రద్దు చేస్తున్నట్టు ప్రకటించింది.

**రద్దయిన రైళ్ళ వివరాలు ఇవే**

జనవరి 25వ తేదీ నుంచి ఫిబ్రవరి 1 మధ్యాహ్నం షెడ్యూల్ చేసిన రైళ్లను రద్దు చేస్తున్నట్టు ప్రయాణికులు ఈ విషయాన్ని తెలుసుకొని తదనుగుణంగా ప్రయాణాలను ప్లాన్ చేసుకోవాలని సూచించింది. ఇక రద్దు చేసిన రైళ్ల వివరాల్లోకి వెళితే జనవరి 24వ తేదీన షెడ్యూల్ చేసిన మౌలాలి – కొట్టాయం (07167), జనవరి 25న, జనవరి 31న షెడ్యూల్ చేసిన కొట్టాయం – మౌలాలి (07168) రద్దు చేసింది.

**ఈ రూట్లలో రైళ్ళు రద్దు**

అలాగే జనవరి 25వ తేదీన, ఫిబ్రవరి 1న మౌలాలి – కొల్లాం (07171), జనవరి 27న కొల్లాం – మౌలాలి (07172) రైలును రద్దు చేసింది. కాచిగూడ కొట్టాయం (07169) రైలును జనవరి 26న, కొట్టాయం కాచిగూడ ( 07170) జనవరి 27వ తేదీన రద్దు చేసింది. నర్సాపూర్ కొల్లాం (07157) జనవరి 27వ తేదీన, కొల్లం నర్సాపూర్ (07158) జనవరి 29న నడవవలసి ఉండగా వాటిని రద్దు చేసింది.

**అయ్యప్ప భక్తులకు రైళ్ళ రద్దుతో ఇబ్బంది**

సికింద్రాబాద్– కొట్టాయం (07065) జనవరి 28న, జనవరి 29వ తేదీన కొట్టాయం– సికింద్రాబాద్(07066) రైళ్లను రద్దు చేసింది.

జనవరి 24వ తేదీన కాగజ్ నగర్ – కొల్లాం (07161), జనవరి 26న కొల్లాం –కాగజ్ నగర్ రైళ్ళను రద్దు చేసింది. ఇక ఈ రైళ్ల ను రద్దు చేసిన నేపథ్యంలో రిజర్వేషన్ చేసుకున్న వారికి డబ్బులు రిఫండ్ చేస్తారా లేక ఇతర రైళ్లలో అవకాశం కల్పిస్తారా అనేది తెలియాల్సి ఉంది. ఏది ఏమైనా శబరిమలకు వెళ్లే అయ్యప్ప స్వామి భక్తులకు ఒక్కసారి ఇన్ని రైళ్ళు రద్దు చేయడంతో ఇబ్బంది ఎదురయ్యే పరిస్థితి ఉంది.

TELANGANA SHASANA SABHA
TELTEL/2016/68867
తెలంగాణ
శాసనసభ
తెలుగు దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
శనివారం 28 డిసెంబర్ - 2024


# చిన్నారులు సీఎం రిలీఫ్ ఫండ్ కు విరాళాలు సేకరించడం అభినందనీయం

## - కూరపాటి సూర్య తేజ్ భట్,ధరణి తేజ్ భట్‌ను అభినందించిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి.



**తుర్కయంజాల్ డిసెంబర్ 27, ( శాసనసభ ) :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ పథకం నిరుపేదలకు ఎంతో అండగా నిలుస్తోందని, ఇలాంటి పథకానికి చిన్నారులు విరాళాలు సేకరించి ఇవ్వడం అభినందనీయమని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మన్నెగూడ హెవెన్స్ కార్నర్‌లో నివాసం ఉంటున్నాకూరపాటి నరసింహారాజు, కుమారుడు కూతురు కూరపాటి సూర్య తేజ్ భట్,కూతురు కూరపాటి ధరణి తేజ్ భట్ లు మాంచెస్టర్ గ్లోబల్ స్కూల్లో సూర్య తేజ్ భట్ 8వతరగతి, ధరణి తేజ్ భట్6వ తరగతి చదువుతు సీఎం రిలీఫ్ ఫండ్ కు విరాళాలు సేకరించారు. శుక్రవారం చామల కిరణ్ కుమార్ రెడ్డి చిన్నారులను ప్రత్యేకంగా అభినందించి, సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలోనూ ఈ చిన్నారులు కేరళలో తుఫాన్లు సంభవించినప్పుడు విరాళాలు సేకరించి ఆ స్కూల్ యాజమాన్యానికి అందించడం జరిగిందని, ప్రతి పౌరుడూ సమాజం పట్ల బాధ్యతగా ఉండాలని సూచించారు .విరాళాలు సేకరించిన అనంతరం త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డికి చిన్నారులు అందజేస్తారని తెలిపారు.విద్యార్థులను వెన్నంటి ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులైన కూరపాటి నరసింహారాజు, గీతాస్రవంతిని ఆయన అభినందించారు.

# మన్మోహన్ సింగ్ సేవలు మరువలేనివి.



**తుర్కయంజాల్, డిసెంబర్ 27,(శాసనసభ ) :** భారతదేశానికి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ విశిష్ట సేవలు అందించారని వారి మరణం దేశానికి తీరని లోటు అని తుర్కయంజాల్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షురాలు,కౌన్సిలర్ కొత్త కొత్త కుర్మ మంగమ్మ శివ కుమార్ అన్నారు. శుక్రవారం తుర్కయంజాల్ కూడలిలో అంబేద్కర్ విగ్రహం వద్ద కొత్త కుర్మ మంగమ్మ శివ కుమార్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్థిక మంత్రిగా, ప్రధానమంత్రిగా మన్మోహన్ దేశానికి ఎన్నో సేవలు అందించారని తెలిపారు. దేశ ప్రగతికి మన్మోహన్ సింగ్ చేసిన సేవలను మరువలేమన్నారు. ఆర్థిక మేధావి కన్నుమూత దేశానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ ఆర్థిక వ్యవస్థను కొత్త పుంతలు తొక్కించిన ఘనత మన్మోహన్ సింగ్ దే అని అన్నారు.హాఈ కార్యక్రమంలో కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కోసికే ఐలయ్య,కౌన్సిలర్లు కుంట గోపాల్ రెడ్డి . మర్రి మహేందర్ రెడ్డి, నారని శేఖర్ గౌడ్, సామ భీమ్ రెడ్డి . కొంతం వెంకట్ రెడ్డి ,మేకల పాండు,లోహిత్ రెడ్డి , మేక రాము ,శ్రీకాంత్ ,రమేష్ ,ఎరుకలి రవి,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి.

## కనీస వేతనం 26,000 వేలు ఇవ్వాలి

### - సిఐటియు చండూరుమండల కన్వీనర్ జెర్రిపోతుల ధనంజయ



**చండూర్ డిసెంబర్ 27 (శాసనసభ న్యూస్) :** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కనీస వేతన 26,000 వేలు ఇవ్వాలని సిఐటియు చండూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనంజయ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం గ్రామపంచాయతీ కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న, గ్రామపంచాయతీ వర్కర్స్ టోకెన్ సమ్మె సందర్భంగా చండూరు మండల కేంద్రంలో సమ్మె నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు, గ్రామపంచాయతీ కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని పెండింగ్లో ఉన్న వేతనాలను విడుదల చేయాలనిఆయన అన్నారు. వేతనాలకు సపరేట్ గ్రాంట్ ఏర్పాటు చేయాలని ప్రతి కార్మికునికి ప్రమాద బీమా ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అసెంబ్లీ సమావేశాలలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై చర్చించి వారి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు సమ్మెకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల సైదులు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి నాంపల్లి శంకర్, యూనియన్ నాయకులు పుష్పలత, బిక్షమయ్య, కృష్ణయ్య, వెంకటయ్య, లక్ష్మయ్య,మహేందర్,లింగయ్య,కలమ్మ,అంజమ్మ, ఏర్పుల సత్తయ్య, కురుమూర్తి కృష్ణయ్య, బిక్షమయ్య, సాలయ్య, శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం.



**చండూర్ డిసెంబర్ 27,(శాసన సభ):** చండూరు పురపాలక సంఘం పరిధిలోని అంగడిపేట గ్రామానికి చెందిన మారగోని నర్సింహ్మా భార్య సునీత గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ మరణించింది.శుక్రవారం చండూర్ పురపాలక సంఘం కాంగ్రెస్ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి ఆదుకున్నారు. కోడి శ్రీనివాసులు, నల్లగంటి మల్లేష్ ,గుండూరి జనార్దన్ , కల్లెట్ల మారయ్య తదితరులు పాల్గొన్నారు

# మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

## ఆర్థికవేత్త, రాజకీయ నాయకుడు, ఆర్థిక శాఖ మంత్రి, ఆర్.బి.ఐ గవర్నర్

### జాతీయ రాజకీయాలలో తనదైన ముద్ర

### యాచారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళులు



**యాచారం శాసన సభ న్యూస్ ( డిసెంబర్ 27):.** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం భారతదేశానికి తీరనిలోటని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మస్క నరసింహ అన్నారు. శుక్ర వారం యాచారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా నేతలు మాట్లాడుతూ... ఆయన జన్మస్థలం ఊరు పంజాబ్ , 1982 నుండి 1985 వరకు ఆర్బిఐ గవర్నర్ గా పనిచేశాడు. 1987లో పద్మ విభూషణ్ పురస్కారం అందుకున్నారు. 1991 నుండి 1996 వరకు ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేశాడు. 2004 నుండి 2014 వరకు భారతదేశానికి ప్రధానమంత్రిగా కొనసాగారు. ప్రధానమంత్రిగా రెండవసారి యూపీఏ ప్రభుత్వం ఏర్పడినప్పుడు కమ్యూనిస్టుల సహకారంతో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం చట్టాన్ని రూపొందించారు. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ప్రత్యేక తెలంగాణ కోసం తెలంగాణ ప్రజలు ఉధృతంగా ఉద్యమాలు నిర్వహిస్తున్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు సోనియా గాంధీ నాయకత్వంలో 2014వ సంవత్సరంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పాత్ర కీలకంగా పోషించారు. ఆయన మృతి పట్ల తెలంగాణ



ప్రజలు సంతాపం తెలిపారు. దేశాన్ని ఆర్థిక అభివృద్ధిలో అభివృద్ధి చేసిన వ్యక్తి, నేడు ఢిల్లీలో మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్గం, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేతలు, బిజెపి, సిపిఎం, సిపిఐ, బిఆర్ స్ నేతలు హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల్ భాస్కర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గులాం అక్బర్, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్, పాశం జయప్రకాష్, మోతీలాల్ నాయక్, యాచారం గ్రామ అధ్యక్షుడు రెడ్డి వెంకట్ రెడ్డి, కేశమోని బుచ్చయ్య గౌడ్, గడల అంజయ్య, కుమ్మరి అంజయ్య, మస్కు అనిల్, మస్కు మహేందర్, రాజు నాయక్, కిషన్ నాయక్, పుచ్చలి గాలయ్య, నాల నరసింహ, ఎల్లయ్య, బాలకృష్ణ, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ మృతి

## కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు



**చండూర్, డిసెంబర్ 27, ( శాసనసభ ) :** మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతి భారతదేశానికి, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని చండూర్ పురపాలక సంఘం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొరిమి ఓంకారంలు అన్నారు. మన్మోహన్ సింగ్ మృతి పట్ల శుక్రవారం చండూర్ లో ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆర్.బి.ఐ గవర్నర్ గా,ఆర్థిక మంత్రిగా 2004 నుంచి 2014 వరకు భారత దేశ ప్రధానిగా సుదీర్ఘకాలం సేవలు అందించారని, ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం, జాతీయ ఆరోగ్య మిషన్ వంటి పథకాలను చేపట్టి దేశ ప్రజలందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ ఛైర్మన్ దోటిసుజాత వెంకటేష్ యాదవ్, నల్లగొండ ట్రస్మా అధ్యక్షుడు కోడి శ్రీనివాసులు,మంచుకొండ సంజయ్, మాజీ సర్పంచ్ మల్లేశ్,సాపిడి రాములు, గండు వెంకట్ గౌడ్,చొప్పరి వెంకన్న, ఇరిగి రాజు, నెర్లకంటి రవి, నాతాల విష్ణు వర్ధన్ రెడ్డి,కట్ట భిక్షం,మేకల సాగర్ రెడ్డి,కల్మికొండ మల్లేష్,సోము లింగస్వామి,కురుపాటి శేఖర్,రామ్మూర్తి,భూతరాజు దశరథ, గండూరి జనార్ధన్, కల్లెట్ల మారయ్య, పన్నాల లింగయ్య,బెల్లకొండ శేఖర్, చొప్పరి రాజు ,చంద్రశేఖర్, అహ్మద్,మాస కృష్ణ,ఇరిగి వెంకటేశం,శ్రీను,కర్నాటి సైదులు, గంటేకంపు అశోక్, బుషిపాక శంకర్,వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**చండూర్ డిసెంబర్ 27 (శాసనసభ న్యూస్):** చండూర్ మున్సిపాలిటీ పరిధిలోని అంగడిపేట గ్రామానికి చెందిన మారగొని నర్సింహ్మా భార్య సునీత గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ శుక్రవారం రోజు ఉదయం స్వర్గస్తులయ్యారు.విషయం తెలుసుకున్న నకిరకంటి రామలింగం గౌడ్ మారగోని సునీత పార్థివ దేహానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. ఆ కుటుంబానికి అండదండగా ఉంటానని భరోసా కల్పించి 10,000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. వారితో పాటు ఇరిగి రామన్న, బొల్లం రమాశంకర్ యాదవ్, కొంపెల్లి వెంకటేశం, చిలువేరు బిక్షపతి, కొండ శ్రీకాంత్ , చందు,కిరణ్, బోల్లం శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం కృషి

### నల్లవెల్లిలో దివ్యాంగులకు బస్సు పాసుల పంపిణీ

### దివ్యాంగులందరూ సద్వినియోగం చేసుకోవాలి

### మాజీ ఎంపిటిసి ఈదులకంటి లక్ష్మీపతి గౌడ్



**యాచారం శాసనసభ న్యూస్ (డిసెంబర్ 27):.** తెలంగాణ రాష్ట్రంలో దివ్యాంగులకు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండగా ఉంటుందని మాజీ ఎంపీటీసీ ఈదులకంటి లక్ష్మీపతి గౌడ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలో నల్లవెల్లి గ్రామంలో దివ్యాంగులకు ఉచితంగా బస్సు పాసులు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దివ్యాంగులకు కాంగ్రెస్ ప్రభుత్వం పింఛన్లు పెంచే ప్రయత్నం చేస్తుందని చెప్పారు. సబండవర్గాలకు కాంగ్రెస్ పార్టీతోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దివ్యాంగులకు ప్రత్యేకంగా ఇంద్రమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో దివ్యాంగులందరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కానమోని జంగయ్య, ఉపాధ్యక్షులు కాసాని వెంకటయ్య, యూత్ కాంగ్రెస్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఉపాధ్యక్షులు గొరిగే హరికిషన్, గ్రామ శాఖ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంబాలపల్లి రమేష్, ఉపాధ్యక్షులు గుండమల్ల వంశీ, కాసాని శ్రావణ్, జోగు జంగయ్య, మాజీ వార్డు సభ్యులు రత్నాల జంగయ్య, జిల్లా రమేష్, కిషన్ నాయక్, రాజు నాయక్, వెంకటేష్, వెంకటయ్య, శ్రీశైలం, కృష్ణ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు



**చండూర్ డిసెంబర్ 27 (శాసనసభ న్యూస్) :** గట్టుప్పల్ మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు నామని జగన్నాథం ఆధ్వర్యంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణించిన సందర్భంగా సంతాపం ప్రకటించి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి,నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గట్టుప్పల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# హైదరాబాద్‌లో అతివేగంతో బైక్.. ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు మృతి

**శాసనసభ / హైదరాబాద్:** అతివేగంగా బైక్ నడిపి డివైడర్‌ను ఢీకొట్టడంతో ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన హైదరాబాద్ నగరంలోని మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.బోరబండకు చెందిన ఆకాన్ష్, రఘుబాబు అర్ధరాత్రి సమయంలో బోరబండ నుంచి మాదాపూర్ వెళ్తుండగా.. మాదాపూర్ 100 ఫీట్ రోడ్‌లోని పర్వత్ నగర్ చౌరస్తా సమీపంలో బుల్లెట్ బైక్ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో ఘటనా స్థలిలోనే ఒకరు మృతి చెందగా.. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరొకరు మృతి చందారు. బైక్ నడిపిన యువకుడు మద్యం మత్తులో ఉన్నాడని, అతి వేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. కాగా, ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలు అక్కడి సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి.గంజాయి విక్రయిస్తూ టెక్కీ అరెస్ట్ గంజాయి విక్రయిస్తూ ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ పోలీసులకు పట్టుబడ్డాడు. హైదరాబాద్ కూకట్‌పల్లి ప్రాంతంలోని వసంత్ నగర్ బస్టాప్‌లో భరత్ రమేష్ బాబు అనే సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ గంజాయి విక్రయిస్తుండగా ఎస్టీఎఫ్ పోలీసులు పట్టుకున్నారు. నిందితుడి నుంచి 1.1 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు.ఖమ్మం ప్రాంతానికి చెందిన సంతోష్ అనే వ్యక్తి తరచూ అక్కడ్నుంచి గంజాయిని తీసుకువచ్చి రమేష్ బాబుకి ఇచ్చి అమ్మకాలు జరిపిస్తూ ఉండేవాడని పోలీసులు తెలిపారు. శుక్రవారం కూడా ఖమ్మం నుంచి తీసుకువచ్చిన గంజాయిని రమేష్ బాబుకు ఇస్తున్న సమయంలో పోలీసులు పట్టుకున్నారు. అయితే, సంతోష్ మాత్రం గంజాయి ఇచ్చి దొరక్కుండా పారిపోయాడు. రమేశ్ బాబును పోలీసులు అరెస్ట్ చేసి గంజాయితోపాటు సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు.

# భారతదేశ మాజీ ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతిపట్ల సంతాపం





**మంచాల, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 27 :** మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో శుక్రవారం నాడు అంబేద్కర్ చౌరస్తాలో అధ్యక్ష కార్యదర్శులు రావుల భాషయ్య, దాసరమోని రమేష్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి. నివాళులు అర్పించిన వారిలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్,సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ అనంగల్ల యాదయ్య, లక్ష్మయ్య,గుడ్డిమల్ల చంద్రయ్య ,పంబాల బుగ్గ రాములు, కంబాలపల్లి బుగ్గ రాములు ములు, బుట్టి కృష్ణ, తలారి కృష్ణ, వెదిర్ రమణారెడ్డి, రాజు గౌడ్, చెరుకు నరసింహ, మార లక్ష్మణ్ , లక్ష్మణ్ నాయక్, మార సురేష్, సుంకరి ప్రవీణ్ ,మాజీ వార్డు సభ్యులు సురేష్ , బుట్టి జంగయ్య, మల్లేష్ ,దాసరిమోని గోపాల్, మంకు ప్రవీణ్, పూజారి ప్రభాకర్, ఆర్ల శ్రీకాంత్, ఎండి.అశ్రప్, సతీష్...యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరమోని అశోక్ ముదిరాజ్, లింగస్వామి, మధు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# రైతు నెత్తిన డిజిటల్ సర్వే పిడుగు రైతన్నలకు పెనుభారమంటున్న కెటీఆర్

- భూభారతి రిజిస్ట్రేషన్ లో కొత్త నింబంధన
- రైతన్నలకు పెనుభారమంటున్న కెటిఆర్
- సర్వేయర్ల చేయి తడపాల్సిన పరిస్థితి వస్తుందన్న మాజీ మంత్రి



**శాసనసభ /హైదరాబాద్ :** హైదరాబాద్ భూమి అమ్మాలన్నా, కొనాలన్నా డిజిటల్ సర్వే తప్పనిసరిగా చేయాలనే నిబంధన రైతుల పాలిటి పిడుగేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా ఆందోళన వ్యక్తం చేశారు . భూ భారతిలో చేర్చిన కొత్త నిబంధనతో భూమిని డిజిటల్ విధానంలో సర్వేయర్ కొలిచి మ్యాప్ ఇస్తేనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేస్తారని చెప్పారు. ఆ బాధ్యతంతా రైతుదేనని కొత్త చట్టంలో నిబంధన పెట్టడంతో పెను సమస్యగా మారిందని కేటీఆర్ పేర్కొన్నారు. మండలాల్లో సగటున రోజుకు 15 భూ రిజిస్ట్రేషన్లు జరుగుతాయని, తాజా నిబంధనతో రోజుకు 2 రిజిస్ట్రేషన్లూ గగనమేనని ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో 250 మంది సర్వేయర్లు మాత్రమే ఉన్నారని, సర్వేయర్లు కొరత తీవ్రంగా ఉండగా, వారి డిమాండ్ కారణంగా పైరవీలు, అవినీతికి ఆస్కారం ఉందని ఆరోపించారు . అదనపు చార్జీ చెల్లించినా.. చేయితడపక తప్పని స్థితి తలెత్తనుందని, సర్వేతో నష్టాలు, కష్టాలు తప్పవన్నారు. సర్వే కోసం రైతు అదనంగా ఫీజు చెల్లించాలని, సర్వే చేయాలని అధికారులను బతిమాలుకోవాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు. కొలతలు, మ్యాప్ వచ్చే వరకు రిజిస్ట్రేషన్ జరగదని, సర్వే తర్వాత ఎంతోకొంత ముట్టజెప్పాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు కెటిఆర్.

# లోన్ డబ్బుల కోసం యువతికి వేధింపులు ఇద్దరు రికవరీ ఏజెంట్ల అరెస్ట్




**తిరుపతి,డిసెంబర్27(శాసనసభ):** సూళ్లూరుపేటలో లోన్ డబ్బులు కట్టాలని యువతిని వేధింపులకు గురి చేసిన ఇద్దరు రికవరీ ఏజెంట్లను పోలీసులు అరెస్టు చేశారు. కేసు వివరాలను జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు మీడియాకు వివరించారు. సూళ్లూరుపేటకు చెందిన యువతి హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తోంది. ఆరు నెలల క్రితం ఆమె ఫినబుల్ యాప్‌లో లోన్ తీసుకున్నట్టు తెలిపింది. సమయానికి ఈఎంఐ చెల్లించకపోవడంతో తన ఫొటోలను అసభ్యకరంగా మార్చి సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేస్తామని రికవరీ ఏజెంట్లు బెదిరించారు. బాధితురాలి తల్లిదండ్రులు, బంధువులకు ఫోన్ చేసి డబ్బులు కట్టలేదని దూషించారు. అంతటితో ఆగకుండా ఆమె సోదరుడికి కొన్ని న్యూడ్ ఫొటోలు కూడా పంపించారు. ఏజెంట్ల వేధింపులు తాళలేక యువతి పోలీసులను ఆశ్రయించింది. స్పందించిన పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. నాన్ బ్యాంకింగ్ ÷నాన్స్ కంపెనీల వద్ద రుణాలు తీసుకొనే సమయంలో జాగ్రత్త అవసరమని జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు తెలిపారు. ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఫినబుల్ లోన్ యాప్‌పై సైబర్ క్రైమ్ కేసు నమోదు చేశామన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



**మంచాల, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 28 :** మన్మోహన్ సింగ్ ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరు పని చేయాలని, కాంగ్రెస్ పార్టీ మంచాల మండలం కిసాన్ సెల్ అధ్యక్షుడు కావాలి బుగ్గ రాములు ముదిరాజ్, సీనియర్ నాయకుడు మాధ గోని జంగయ్య గౌడ్ అన్నారు.మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో దేశ మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతి చెందిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మంచాల మండలం కిసాన్ సెల్ అధ్యక్షుడు కావాలి బుగ్గ రాములు ముదిరాజ్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కావాలి బుగ్గ రాములు మాట్లాడుతూ స్వర్గీయ మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ ఇందిరా గాంధీ కుటుంబానికి వెన్నంటే ఉంటూ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ అర్ బి ఐ గవర్నర్, ఆర్థిక శాఖ మంత్రిగా, దేశ ప్రధానమంత్రిగా పనిచేసి దేశంలోని పేద మధ్య తరగతి ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టీ ఒక మచ్చ లేని ప్రధాన మంత్రి గా పేరు తెచ్చుకున్న గొప్ప నాయకుడు ఆర్థిక శాస్త్రవేత్త ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ అనిఅన్నారు. మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మరణం దేశ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ కి తీరని లోటని అన్నారు. ప్రతి కాంగ్రెస్ పార్టీ నాయకుడు ప్రతి కార్యకర్త ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పటేల్ చెర్వు తండా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మెగావత్ దర్మ నాయక్,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండి గారి జగదీశ్వర్, కొండి గారి ప్రసాద్, నాయకులు ముచ్చర్ల కుంట తండా కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉదవత్ మాత్రు నాయక్, జిలమోని యాదయ్య ముదిరాజ్,పాండల సత్య నారాయణ గౌడ్, దాసరమోని అంజయ్య ముదిరాజ్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఇరిగి నాగార్జున మృతి బిఆర్ఎస్ పార్టీ కి తీరని లోటు

**- నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**





**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 28 :** చింతపల్లి మండలం వింజమూరు గ్రమానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ఇరిగి నాగార్జున మృతి బిఆర్ఎస్ పార్టీ కి తీరని లోటు అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శు క్రవారం వింజమూరు గ్రామంలో నాగార్జున మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాగార్జున కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరిగి నాగార్జున మృతి బాధాకరమని, నాగార్జున కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిం చారు.ఆయన వెంట దండేటికర్ ప్రసాద్,అరెకంటి రాధాక్రిష్ణ,అరేకంటి జంగయ్య, రమావత్ బిచ్యా నాయక్, కోటేష్, మురళీ,విజయ్,తదితరులు ఉన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన సేవలు మరువలేనివి

**- మాజీ ప్రధాని మరణం బాధాకరం.**

**- కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు, ఎమ్మెల్యే తనయుడు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి.**



**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 27 :** కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్మన్ కప్పరి స్రవంతి చందు సమక్షంలో అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించిన నేతలు నాయకులు. ఈ సందర్భంగా మల్రెడ్డి అభిషేక్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానిగా, ఆర్థిక మంత్రిగా దేశంలో అనేక సంస్కరణలు చేపట్టిన నేతగా, ప్రపంచంలో మన్ననలు పొందిన నేతగా, దేశ ప్రజల మనసులో ప్రత్యేక స్థానాన్ని పొందిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అకాల మరణానికి దేశానికి తీరని లోటు అని ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో గడ్డి అ న్నారం మార్కెట్ చైర్మన్ చిలక మధుసూదన్ రెడ్డి,ఈసీ శేఖర్ గౌడ్ (మామ),మాజీ జెడ్పిటిసి భూపతిగల్ల మైపాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురు నాథ్ రెడ్డి,మాజీ సర్పంచ్ కప్పరి లక్ష్మయ్య,సింగిల్ విండో చైర్మన్ పాండురంగారెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు ఆకుల ఆనంద్, వైస్ చైర్మన్లు బర్ల మంగ జగదీశ్వర్,మంకాల కర్ణాకర్, కౌన్సిలర్లు నీళ్ల భాను గౌడ్, నరాల విద్యాసాగర్, సీనియర్ నాయకులు మంకాల దాస్, చింతం బాలరాజ్,కర్రే శశిధరప్ప, మార్కెట్ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కవిత నివాసంలో 40 బీసీ సంఘాలతో సమావేశం



**శాసనసభ / హైదరాబాద్:** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొన్న ఓ కార్యక్రమంలో 'సీతక్క' పేరు వినిపించింది. ఓ బీసీ సంఘం నేత 'సీతక్క' పేరు పలకడంతో కవిత నవ్వేశారు.ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఎమ్మెల్సీ కవిత బంజారాహిల్స్‌లోని తన నివాసంలో నేడు తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో 40 బీసీ సంఘాలతో సమావేశమయ్యారు.ఈ సమావేశంలో ఒక్కో నేత మాట్లాడుతున్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఓ సిక్కు సంఘం నేత కూడా మాట్లాడారు. "సభ ఏర్పాటు చేసిన మా సీతక్కకు నమస్కారం" అంటూ ఆ సిక్కు సంఘం నేత ఒకింత తడబాటుకు గురయ్యారు.దీంతో కవిత సహా కార్యక్రమంలోని వారంతా నవ్వేశారు. ఆ వెంటనే పొరపాటును సరిదిద్దుకున్నారు. "సారీ కవితక్క" అంటూ తిరిగి ప్రసంగం కొనసాగించారు.

# మన్మోహన్‌సింగ్ హయాంలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు

**రాష్ట్ర సాధనలో మన్మోహన్ సానుకూల అడుగులు**



**హైదరాబాద్, డిసెంబర్ 27(శాసనసభ ):** మంచి మనసున్న నాయకుడుగా పేరున్న మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కూడా అదే విధానాన్ని పాటించారు. ఎప్పటి నుంచో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తెలంగాణలో జరుగుతున్న బలిదానాలు, ఉద్యమాలను చూసిన ఆయన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సానుకూలంగా వ్యవహరించారు. జరిగిన ఆరవై ఏండ్ల సుదీర్ఘ పోరాటానికి మన్మోహనుడి ప్రభుత్వంలోనే ముగింపు లభించింది. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలోనే నెరవేరింది. ఆయన ప్రధానిగా ఉన్నప్పుడే తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తూ డిసెంబర్ 9 ప్రకటన వెలువడింది. 1971లో తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తామని మాటతప్పిన కాంగ్రెస్ తప్పును 2014లో సరిదిద్ది, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు బాటలు వేసిన ఘనత ఆయనకు దక్కుతుంది. తన ప్రభుత్వానికి పూర్తిస్థాయి మెజార్టీ లేకున్నా అత్యంత వ్యూహాత్మకంగా తెలంగాణ బిల్లును ఉభయసభల్లో గట్టెక్కించారు. తెలంగాణ ఏర్పాటును కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆంధ్ర నేతలు, ఎంపీలు తీవ్రంగా వ్యతిరేకించారు. కేంద్ర కేబినెట్‌లో ఉన్న ఏపీ నేతలు రాజీమానా చేస్తామని బెదిరించారు. అయినప్పటికీ మన్మోహన్ సింగ్ వెనక్కి తగ్గలేదు. పార్లమెంటులో రచ్చజరిగినా ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు. పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు పాస్ చేయించేందుకు మన్మోహన్ సింగ్ కీలక భూమిక పోషించారన్నారు అప్పటి కేంద్రహెూంమంత్రి షిండే అన్నారు. ఇక అధికారం కోల్పోయాక కూడా విభజన సమస్యల పరిష్కారానికి మన్మోహన్ డిమాండ్ చేశారు. విభజన హామీలన్నింటిని నెరవేర్చాలన్నారు. ఇక, దశాబ్దాల పాటు తెలంగాణపై కొనసాగిన అణచివేత, ఆర్థిక దోపిడీ, సామాజిక, సాంస్కృతిక వివక్ష తెలిసిన అతికొద్ది మంది జాతీయ నాయకుల్లో మన్మోహన్‌సింగ్ ముందు వరుసలో ఉంటారు. తెలంగాణ ఆకాంక్షలను, రాష్ట్రం ఆవిర్భవించకపోతే జరిగే అనర్థాలను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ పూసగుచ్చినట్టు వివరిస్తే అర్థం చేసుకున్న మనసున్న పాలకుడు మన్మోహన్ సింగ్. త్రిమూర్తుల కూర్పు.. డిసెంబర్ 9 ప్రకటనతెలంగాణ ఏర్పాటు ప్రక్రియ ప్రారంభిస్తామని యూపీఏ ప్రభుత్వం డిసెంబర్ 9న చేసిన ప్రకటనను త్రిమూర్తుల కూర్పుగా చెప్పుంటారు. ప్రకటన చేసింది నాటి హెూంమంత్రి చిదంబరమే అయినా.. కేసీఆర్‌కు, మన్మోహన్ సింగ్‌కు మధ్య వారధిగా జయశంకర్ సార్ ఉన్నారు. పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టినప్పుడు మద్దతు కూడగట్టడంలో కేసీఆర్‌కు మన్మోహన్ సింగ్ సూచనలు చేశారు.

# అవినీతి వ్యతిరేక చర్యలపై వేగంగా స్పందించారు సమాజ సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చేవారు మన్మోహన్ మృతికి సంతాపం ప్రకటించన అన్నా హజారే



**రాలేగావ్ సిద్ధి,డిసెంబర్27(శాసనసభ):** మాజీ ప్రధాని దివంగత మన్మోహన్ సింగ్ మృతికి ప్రముఖ సామాజిక కార్యకర్త, అవినీతి వ్యతిరేక ఉద్యమ నేత అన్నా హజారే సంతాపం తెలిపారు. ఆయన అవినీతికి వ్యతిరేకి అని, లోక్‌పాల్, ఇతర అవినీతి వ్యతిరేక చర్యలకు వేగంగా చర్యలు తీసుకున్న నేత అని కొనియాడారు. మహారాష్ట్రలో తన స్వగ్రామమైన రాలేగావ్ సిద్ధిలో జాతీయ వార్తా సంస్థతో హజారే మాట్లాడుతూ, పుట్టినవారికి మరణం తప్పదని, అయితే కొన్ని జ్ఞాపకాలు, వారసత్వం మాత్రం మిగిలి పోతాయని అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు డాక్టర్ మన్మోహన్ సింగ్ కొత్త దిశను చూపించారని, దేశం, సమాజ సంక్షేమానికి సింగ్ ప్రాధాన్యతనిచ్చేవారని అన్నారు. లోక్‌పాక్ నిరసనలను చేపట్టిన సమయంలో తనను మన్మోహన్ చర్చలకు ఆహ్వానించారని, త్వరితగతిన నిర్ణయాలు తీసుకునేవారని అన్నా హజారే గుర్తు చేసుకున్నారు. 'ఆయన అవినీతికి వ్యతిరేకం. లోక్‌పాల్, లోకాయుక్త చట్టాలకు సంబంధించి వెంటనే నిర్ణయాలు తీసుకున్నారు. ఆయన ఎప్పుడు దేశం గురించి, ప్రజలకు ఎంత మెరుగైన సేవలందించాలనే విషయం గురించే ఆయన నిరంతరం ఆలోచించే వారు' అని హజారే పేర్కొన్నారు. భౌతికంగా మన్మోహన్ ఈలోకాన్ని విడిచిపెట్టినప్పుడు, ప్రజల మనసుల్లో ఎప్పటికీ జ్ఞాపకం ఉంటారని అన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు హాజరు కానున్న బీఆర్ఎస్ నేతలు.

**శాసనసభ / హైదరాబాద్:** భారత మాజీ ప్రధాని, మన్మోహన్ సింగ్ మృతి నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు హాజరై ఘన నివాళులర్పించనున్నది.ఈ మేరకు ఆ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆంకు అధినేత కేసీఆర్ ఆదేశాలిచ్చారు.అందులో భాగంగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఎంపీల బృందం మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు హాజరుకానున్నది. ఈ సందర్భంగా అధినేత కేసీఆర్ మాట్లాడుతూ... 'దేశ ఆర్థిక సంస్కరణల ఆర్కిటెక్టుగా మన్మోహన్ సింగ్ దేశానికి అమోఘమైన సేవలందించారు. దాంతో పాటు తెలంగాణకు ప్రత్యేకమైన అనుబంధం మన్మోహన్ సింగ్ గారితో ఉన్నది. వారి కేబినెట్‌లో మంత్రిగా పనిచేసిన నాకు వారితో వ్యక్తిగత అనుబంధమున్నది.వారెంతో స్థిత ప్రజ్ఞత కలిగిన దార్శనికులు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి రాష్ట్ర ఏర్పాటు దాకా వారందించిన సహకారం తెలంగాణ సమాజం మరువదు. తెలంగాణ కోసం పోరాడుతున్న నాకు, టీఆర్ఎస్ పార్టీకి ప్రతి సందర్భంలో మనోధైర్యాన్ని నింపుతూ వారు అండగా నిలిచారు. వారు ప్రధానిగా ఉన్న సమయంలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగింది. రాష్ట్ర ఏర్పాటులో సానుకూల వైఖరితో నాకు వారందించిన సహకారం మరువలేను. ఈ నేపథ్యంలో తెలంగాణ సమాజానికి అత్యంత ఆప్తుడైన మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళులు అర్పించాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. వారి కడసారి వీడ్కోలు సందర్భంగా అంత్యక్రియల్లో పాల్గొనాలని పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్‌ను, ఎంపీలను ఆదేశించాను. ఈ మేరకు వారు హాజరుకానున్నారు' అని కేసీఆర్ తెలిపారు.

శాసనసభ




# ఆర్థిక విధానాలపై మన్మోహన్‌ది చెరగని ముద్ర

## బలమైన దేశంగా నిలబడేలా చర్యలు

**న్యూఢిల్లీ,డిసెంబర్27(శాసనసభ):** భారత ఆర్థిక విధానాలపై మన్మోహన్ సింగ్ చెరగని ముద్ర వేశారు. ఆర్బీఐ గవర్నర్‌గా, ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్‌గా, కేంద్ర ఆర్థిక మంత్రిగా, ప్రధానమంత్రిగా ఆయన తీసుకున్న నిర్ణయాలతో ఆధునిక ప్రపంచంలో భారత్‌ను ఒక బలమైన ఆర్థిక శక్తిగా నిలబడేలా చేశారు. సమయం వచ్చినప్పుడు ఏ శక్తీ ఆపలేదు. ప్రపచంలో భారత్ కీలక ఆర్థిక శక్తిగా అవతరించడం అన్నది అలాంటి ఆలోచనే అని నేనీ సభకు చెప్పాలనుకుంటున్నా అంటూ 1991లో కేంద్ర ఆర్థిక మంత్రిగా తొలి బడ్జెట్ ప్రసంగంలో ఆయన చేసిన వ్యాఖ్యలు బాగా ప్రాచుర్యం పొందాయి. ఆర్థిక వ్యవస్థను సరళీకరించి భారతదేశం ప్రపంచంలోనే ఆర్థిక సూపర్ పవర్‌గా మారడానికి మార్గం సుగమం చేసిన మన్మోహన్ సింగ్ మన పీవీ నరసింహా రావు చెక్కిన శిల్పమే. విద్యావేత్తగా, ఆర్థికవేత్తగా మన్మోహన్ తనదైన ముద్ర వేశారు. ఆర్థిక రంగంలో ఆయన అనుభవం, జ్ఞానంతో ఎన్నో గొప్ప అవకాశాలు ఆయనను వెతుక్కుంటూ వచ్చాయి.

1991లో దేశం కఠినమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సమయంలో ప్రధానిగా ఎన్నికైన పీవీ నరసింహారావు ఆర్బీఐ గవర్నర్‌గా ఉన్న మన్మోహన్ సింగ్‌కు అనూహ్యంగా తన క్యాబినెట్‌లో చోటు కల్పించి ఆర్థిక మంత్రిని చేశారు. దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడేసే కీలక బాధ్యతను అప్పగించారు. ఈ సమయంలోనే దేశంలో ఆర్థిక సంస్కరణలకు, సరళతర విధానాలకు మన్మోహన్ సింగ్ శ్రీకారం చుట్టారు. దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త దిశను చూపించారు. ఆర్థిక సంక్షోభం నుంచి భారత్‌ను గ్టటెక్కించడమే కాకుండా, ప్రపంచంలో వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా దేశాన్ని నిలిపారు. 1992లో పీవీ,




మన్మోహన్‌సింగ్ కలిసి ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలే ప్రపంచంలో మన దేశం తలెత్తుకుని నిలబడేలా చేశాయని ఆర్థిక రంగ నిపుణులు చెబుతుంటారు. 2004 నుంచి 2014 వరకు భారత ప్రధానిగా సేవలందించిన మన్మోహన్ సింగ్ దేశంలో ఎన్నో సంస్కరణలను తీసుకొచ్చారు. పైకి మృదుస్వభావిలా కనిపించినా దేశం కోసం తీసుకునే నిర్ణయాల్లో అత్యంత కఠినంగా వ్యవహరించారు మన్మోహన్ సింగ్. 2008లో చారిత్రాత్మకమైన భారతదేశం-అమెరికా పౌర అణు ఒప్పందంపై సంతకం చేశారు మన్మోహన్ సింగ్. భారతదేశం ప్రపంచ అణు మార్కెట్లోకి ప్రవేశించడానికి, ఇంధన సంక్షోభాన్ని అధిగమించడానికి ఈ ఒప్పందం దోహదపడింది. యూపీఏ ప్రభుత్వానికి బయటి నుంచి మద్దతిచ్చిన లెఫ్ట్ పార్టీలు ఈ ఒప్పందాన్ని తీవ్రంగా వ్యతిరేకించాయి. మద్దతు ఉపసంహరించుకున్నాయి. అయినా మన్మోహన్ సింగ్ వెనక్కి తగ్గలేదు. అవసరమైతే ప్రధాని పదవికి రాజీనామా చేసేందుకు కూడా సిద్ధమయ్యారు.

# మౌనమే మన్మోహన్ సమాధానం

## విమర్శలకు..పనితనంతో జవాబు

## చరిత్రే తనను గుర్తిస్తుందని ఆనాడే వెల్లడి

**న్యూఢిల్లీ,డిసెంబర్27(శాసనసభ ):** రాజకీయాల మకిలి అంటని మహానేత మన్మోహన్ సింగ్. అందుకే యూపిఎ హయాంలో పదేళ్లు ప్రధానిగా ఆయన ఎన్ని విమర్శలు వచ్చినా మౌనంగా భరించారు. మౌనముని అంటూ అంతా హేళన చేసినా పల్లెత్తు మాట కూడా మాట్లాడే వారు కాదు. తన పని చేసుకుంటూ ముందుకు వెళ్లడం మాత్రమే ఆయనకు అలవాటు. ఓరకంగా చెప్పాంటే పివి సాన్నిహిత్యంతో ఆయన కూడా తక్కువ మాట్లాడడం..ఎక్కువ పనిచేయడం అన్నది అలవాటు చేసుకున్నారేమో. అయితే పదవిలో ఉన్నంతకాలం ఆ విమర్శలపై మౌనంగానే ఉన్న ఆయన ఒక పుస్తకం రూపంలో వాటికి కౌంటర్ ఇచ్చారు. 2018లో 'ఛేంజింగ్ ఇండియా'పుస్తకాన్ని విడుదల చేశారు. ఆర్థికవేత్త స్థాయి నుంచి దేశ ప్రధాని వరకు ఎదిగిన తన ప్రయాణాన్ని ఆ పుస్తకంలో వివరించారు. దాని విడుదల సందర్భంగా మన్మోహన్ సింగ్ మాట్లాడారు. 'నేనో మౌన ప్రధానినంటూ ప్రజలు కొందరు నన్ను పిలుస్తుండేవారు. ఈ పుస్తకం వారికి సమాధానం ఇస్తుంది. మీడియా ముందు మాట్లాడటానికి భయపడే ప్రధానిని కాను. నేను తరచూ ప్రెస్‌తో మాట్లాడుతుంటాను. విదేశీ పర్యటనను పూర్తిచేసుకొని తిరిగొచ్చేప్పుడల్లా మీడియా సమావేశంలో పాల్గొనేవాడిని. వాటన్నింటి గురించి పుస్తకంలో వివరించాను' అని ఆ సందర్భంలో విమర్శకులకు తనదైన రీతిలో బదులిచ్చారు. 92 ఏళ్ల మన్మోహన్ సింగ్ వయసురీత్యా తలెత్తిన అనారోగ్య సమస్యలతో గురువారం నిన్న రాత్రి మరణించారు. న్మోహన్ పదేళ్ల పాటు దేశానికి ప్రధానిగా పని చేశారు. అంతకుముందు ఆర్‌బీఐ గవర్నర్‌గా వ్యవహరించారు. ప్రధానిగా పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగానూ బాధ్యతలు నిర్వర్తించారు. దేశ ప్రధానిగా విశేష సేవలు అందించిన ఆర్థికవేత్త, సంస్కరణలవాది మన్మోహన్‌సింగ్

మృతి దేశంలో విషాదం నింపింది. గురువారం రాత్రి 11 గంటల సమయంలో ఆయన మరణవార్త తెలిసిన వెంటనే అందరూ టీవీలకు అతుక్కుపోయారు. ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు చెక్కిన శిల్పమే మన్మోహన్ సింగ్. 1991 నుంచి 1996 వరకు దేశ ప్రధానిగా పీవీ పనిచేసిన ప్పుడు ఆర్‌బీఐ గవర్నర్‌గా ఉన్న మన్మోహన్‌సింగ్ ప్రతిభను గుర్తించి ఆర్థికశాఖ మంత్రి బాధ్యతలు అప్పగించారు. 1992లో పీవీ, మన్మోహన్‌సింగ్ కలిసి ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలే ప్రపంచంలో మన దేశం తలెత్తుకుని నిలబడేలా చేశాయని ఆర్థిక రంగ నిపుణులు చెబుతుంటారు. అలా మన పీవీకి గురువుకు తగ్గ శిష్యుడిగా మన్మోహన్‌సింగ్ పేరు తెచ్చుకున్నారు. మాటలు లేవు.. మాట్లాడేది




లేదు.. చేయాల్సిన పనులు చేసుకుంటూ వెళ్లే మౌనమునులుగా వీరు దేశ సేవలో తరించారు. జీవితాంతం వివాద రహితుడిగా మన్మోహన్ మౌనంగానే సమాధానం ఇచ్చేవారు. తనపై విమర్శలను పెద్దగా పట్టించుకోకుండా తనపని తనంతో జవాబు ఇచ్చేవారు.అందరికంటే ఈ చరిత్రే నాపై దయ చూపుతుందని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పదేళ్లక్రితం అన్న మాటలివి. ఇప్పుడు అవి నిజమని నిరూపించి వెళ్లిపోయారని అన్నారు కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్. మన్మోహన్ సింగ్ మృతిపై ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఈసందర్భంగా ప్రధానిగా చివరి మీడియా సమావేశంలో ఆయన అన్న మాటలను గుర్తుచేసుకున్నారు. 'సమకాలీన మీడియా లేదా పార్లమెంట్‌లో ప్రతిపక్ష పార్టీల కంటే ఈ చరిత్ర నాపై దయ చూపుతుందని నేను నిజాయతీగా నమ్ముతున్నా' అని 2014లో మన్మోహన్ సింగ్ అన్నారు. సరిగ్గా పదేళ్ల తర్వాత ఆ మాటలు నిజమని ఇప్పటికే నిరూపించారని శశిథరూర్ రాసుకొచ్చారు. 2014 జనవరి 3న నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఆ సమయంలో జాతీయ మీడియా విలేకరి ఒకరు ఆయనను ఓ ప్రశ్న అడిగారు. 'కొన్ని సందర్భాల్లో మీరు పని చేయడానికి నిరాకరించారని, మీ మంత్రులను నియంత్రించుకోలేక పోతున్నారని ప్రచారం జరుగుతోంది. దీనిపై మీ స్పందన ఏంటని మన్మోహన్‌ను ప్రశ్నించారు. దీనికి ఆయన స్పందిస్తూ.. 'సమకాలీన మీడియా లేదా పార్లమెంట్‌లో ప్రతిపక్ష పార్టీల కంటే ఈ చరిత్ర నాపై దయ చూపుతుందని నేను నిజాయతీగా నమ్ముతున్నా. క్యాబినెట్ వ్యవస్థలో జరిగే అన్ని విషయాలను నేను బయటపెట్టలేను. సంకీర్ణ పాలనలో నెలకొనే పరిస్థితులు, ఇబ్బందులను దాటుకొని నేను చేయగలిగినంత ఉత్తమంగా పనిచేశానని బదులిచ్చారు. అయితే మన్మోహన్‌ను పదేపదే విమర్శించిన మోడీ మాత్రం.. ఇప్పుడు ఎన్ని విమర్శలు వచ్చినా మౌనంగా ఉండడం గమనించవచ్చు.

# మన్మోహన్‌తో విడదీయరాని బంధం

## ఇరుదేశాల బంధం బలోపేతం

## అగ్రరాజ్యం అమెరికా నివాళి

**వాషింగ్టన్,డిసెంబర్27శాసనసభ):** ప్రముఖ ఆర్థికవేత్త, భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతిపట్ల అగ్రరాజ్యం అమెరికా సంతాపం వ్యక్తం చేసింది. యూఎస్-భారత్ వ్యూహాత్మక భాగస్వామ్యం బలోపేతం చేయడంలో మన్మోహన్ సింగ్ గ్రేట్ ఛాంపియన్ అని కొనియాడింది. ఈ మేరకు యునైటెడ్ స్టేట్స్ సెక్రటరీ ఆఫ్ స్టేట్ ఆంటోనీ బ్లింకెన్ ఒక ప్రకటన విడుదల చేశారు. గత రెండు దశాబ్దాలలో భారత్, అమెరికా మధ్య అధునాతన సంబంధానికి పునాది వేయడంలో డాక్టర్ సింగ్ సహకారాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. 'మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణించినందుకు భారతదేశ ప్రజలకు యునైటెడ్ స్టేట్స్ హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేస్తోంది. యూఎస్--భారత్ వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలపర్చిన వారిలో మన్మోహన్ సింగ్ ఒకరు. భారత దేశ అభివృద్ధికి ఆయన గొప్ప పునాదులు వేశారు. యుఎస్-ఇండియా పౌర అణు సహకార ఒప్పందాన్ని ముందుకు తీసుకెళ్లడంలో మన్మోహన్ సింగ్ కీలకంగా వ్యవహరించారు. ఈ ఒప్పందం భారత్ అమెరికాల మధ్య బంధాన్ని మరింత దృఢంగా చేసింది. ఆర్థిక సంస్కరణలతో భారత వేగవంతమైన ఆర్థిక వృద్ధికి దోహదపడిన మన్మోహన్ సింగ్ ఎప్పటికి గుర్తు ఉండిపోతారు. ఇండియా, యునైటెడ్ స్టేట్స్ మధ్య సంబంధాలను బలోపేతం చేయడం కోసం కృషి చేసిన మన్మోహన్ సింగ్ అంకితభావాన్ని ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటాం' అని పేర్కొన్నారు. సరికొత్త ఆర్థిక సంస్కరణలతో దేశానికి దిశ, దశ చూపిన ప్రధానిగా మన్మోహన్ సింగ్‌ను ఈ చరిత్ర ఎన్నటికీ గుర్తుంచుకుంటుంది. ఇక, ఆయన హయాంలో అమెరికాతో జరిగిన అణుఒప్పందం పెను సంచలనమే..! కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ సహా సొంత పార్టీ నుంచే తీవ్ర వ్యతిరేకత వచ్చినా దానిపై ఆయన (ఓజీనిపసీరజీని ూతినిణర) ధైర్యంగా ముందుకెళ్లారు. తన మైనార్టీ ప్రభుత్వానికి వామపక్షాలు మద్దతు ఉపసంహరించుకొని హెచ్చరికలు జారీ చేసినా వెరవకుండా 2008లో అగ్రరాజ్యంతో అణుఒప్పందం చేసుకున్నారు. అందుకేనేమో.. నాటి అమెరికా అధ్యక్షుడు ఒబామా కు ఈయనంటే ప్రత్యేక అభిమానం. ఈ ఒప్పందం కుదిరిన రెండేళ్ల తర్వాత



కెనడాలోని టొరంటో వేదికగా జీ20 సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఒబామా మాట్లాడుతూ మన్మోహన్‌పై ప్రశంసలు కురిపించారు. 'ప్రధాని చెబితే ప్రజలు తప్పకుండా వింటారనే మాటను మీరు నిజం చేశారని ఈ వేదికపై నుంచి నేను బలంగా చెబుతున్నా' అని ప్రశంసించారు. ఆ తర్వాత తాను రాసిన 'ఎ ప్రామిస్డ్ ల్యాండ్' పుస్తకంలోనూ మన్మోహన్ గురించి ఒబామా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆయన అసాధారణ ప్రతిభ కలిగిన నిజాయతీపరుడు అని అభివర్ణించారు. భారత ప్రజల శ్రేయస్సు, ఆర్థిక సంస్కరణల కోసం ఆయన నిబద్ధతతో పనిచేశారని ప్రశంసించారు. తన సంస్కరణ లతో ఎంతోమందిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చారన్నారు. తెలివైన, ఆలోచనాత్మక మైన, కపటం లేని నిజాయతీతో కూడిన వ్యక్తిత్వం మన్మోహన్ సొంతమని కొనియాడారు. 1998లో భారత్ పోఖ్రాన్ 2 అణుపరీక్షలు నిర్వహించింది. దీనిపై అప్పట్లో అగ్రరాజ్యం ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ క్రమంలోనే అంతర్జాతీయ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ మనపై పాక్షిక ఆంక్షలు విధించింది. అయితే, అమెరికాతో మన్మోహన్ చేసుకున్న అణుఒప్పందం తర్వాత భారత్‌పై ఉన్న ఈ ఆంక్షలు తొలగిపోయాయి.

# మన్మోన్ హయాంలో చారిత్రక నిర్ణయాలు

## సమాచారహక్కు చట్టం...ఉపాధి హామీ

## విశిష్ట గుర్తింపు కార్డు ఆధార్‌కు శ్రీకారం

**న్యూఢిల్లీ,డిసెంబర్27(శాసనసభ ):** మాజీ ప్రధాని, ప్రముఖ ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ భారత ఆర్థిక విధానాలపై చెరగని ముద్ర వేశారు. ఆర్థిక సంక్షోభం నుంచి భారత్‌ను గ్టటెక్కించడమే కాకుండా, ప్రపంచంలో వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా దేశాన్ని నిలిపారు. ప్రధానిగా పదేళ్లు సేవలందించిన ఆయన దేశ చరిత్రలో ఎన్నో కఠినమైన నిర్ణయాలు తీసుకున్నారు. దేశాభివృద్ధిలో తనదైన ముద్ర వేశారు. దేశానికి సరికొత్త దశ, దిశ చూపిన ప్రధానిగా చరిత్రలో నిలిచిపోయారు.2004 నుంచి 2014 వరకు భారత ప్రధానిగా సేవలందించిన మన్మోహన్ సింగ్ మొదటి పర్యాయంలోనే దేశంలో ఎన్నో సంస్కరణలను తీసుకొచ్చారు. ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి సమాచారాన్ని తెలుసుకునే హక్కు సామాన్యులకు ఉండాలనే లక్ష్యంతో సమాచార హక్కు చట్టాన్ని తెచ్చారు. గ్రామీణ ప్రజలకు వ్యవసాయేతర ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో చారిత్రక ఉపాధి హామీ పథకానికి శ్రీకారం చుట్టారు. ప్రతి పౌరుడికి ఒక విశిష్ఠ గుర్తింపు సంఖ్య ఉండాలని ఆధార్ వ్యవస్థను తీసుకొచ్చారు. గ్రామీణ ప్రజల ఆరోగ్యం కోసం నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ చేపట్టారు. మన్మోహన్ సింగ్ పాలనాకాలంలోనే దేశంలో 3జీ, 4జీ సేవల ప్రారంభంతో మొబైల్ సాంకేతిక విప్లవం ఊపందుకుంది. ప్రైవేటు పాఠశాలల్లోనూ కొందరు పేద విద్యార్థులకు ఉచితంగా చదువుకునేలా నిబంధనలు రూపొందించింది. సామాన్యుడి చేతికి పాశుపత్రాస్త్రంలాంటి సమాచార హక్కును అందించింది. దేశంలో 3 కోట్ల మంది చిన్న, సన్నకారు రైతులకు రూ.72 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత మన్మోహన్ ప్రభుత్వానికే దక్కుతుంది. మన్మోహన్ ప్రభుత్వంలో దేశంలో జరిగిన మార్పులను గుర్తించిన ప్రజలు 2009లో మరోసారి యూపీఏ ప్రభుత్వానికి అవకాశం



ఇచ్చారు. 2009 మే 22న మన్మోహన్ సింగ్ రెండోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. పైకి మృదుస్వభావిలా కనిపించినా దేశం కోసం తీసుకునే నిర్ణయాల్లో అత్యంత కఠినంగా వ్యవహరించారు. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పాటు, ఉపాధి హామీ పథకం ప్రారంభం వంటి ఎన్నో కీలక పరిణామాలు ఆయన ప్రధానిగా ఉన్నప్పుడే చోటుచేసుకున్నాయి. 2008లో చారిత్రాత్మకమైన భారతదేశం-అమెరికా పౌర అణు ఒప్పందంపై సంతకం చేశారు. భారతదేశం ప్రపంచ అణు మార్కెట్లోకి ప్రవేశించడానికి, ఇంధన సంక్షోభాన్ని అధిగమించడానికి ఈ ఒప్పందం దోహదపడింది. యూపీఏ ప్రభుత్వానికి బయటి నుంచి మద్దతిచ్చిన లెఫ్ట్ పార్టీలు ఈ ఒప్పందాన్ని తీవ్రంగా వ్యతిరేకించాయి. మద్దతు ఉపసంహరించుకున్నాయి. అయినా మన్మోహన్ సింగ్ ఎక్కడా వెనక్కి తగ్గలేదు. అవసరమైతే ప్రధాని పదవికి రాజీనామా చేసేందుకు కూడా సిద్ధమయ్యారు.

# పివి దార్శనికతకు ప్రతిరూపం మన్మోహన్ సింగ్ !

పివి ప్రధాని కాకుండా ఉండివుంటే భారతదేశ గతి మరోలా ఉండేది. ఇప్పటిలా దేశం పరుగెత్తేది కాదేమో. ఆర్థిక సంస్కరణలతో దేశానికి పునాది వేసిన పివి...తన కార్యాచరణ కోసం నిపుణులైన వారిని ఆనాడు ఎంపిక చేసుకున్నారు. అలా ఎంపిక చేసుకున్న వారిలో అగ్రగణ్యులు మన్మోహన్ సింగ్. ఆర్థిక సంస్కరణ లకు బీజం వేయాలన్న లక్ష్యంతో పివి చాల లోతుగా ఆలోచించి నిర్ణయాలు తీసుకున్నారు. ఈ క్రమంలో ఆనాడు ప్రణబ్ ముఖర్జీ లాంటి వారిని కూడా కాదని ఆర్థిక శాఖను ఏరికోరి మన్మోహన్ సింగ్‌కు కట్టబెట్టారు. తన ప్రణాళిక మేరకు మన్మోహన్ మాత్రమే పనిచేయగల సమర్థుడని పివి నమ్మారు కాబట్టే ఆర్థిక సంస్కరణల రథం పరుగెత్తింది. ఆర్‌బిఐ గవర్నర్‌గా మాత్రమే..పెద్దగా ఎవ్వరికీ గుర్తింపులేని మన్మోహన్ ఆనాడు పివి కేబినేట్‌లో చేరడంతో ఆయన ప్రతిభ కూడా బయటపడింది. పివి ప్రధానిగా బాధ్యతలు చేపట్టే నాటికి దేశ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉంది. విదేశీ బ్యాంకుల్లో బంగారం కుదువబెట్టారు. నిరుద్యోగం తాండవిస్తోంది. ఇవన్నీ బాగా ఆకళింపుచేసుకున్న నేతగా పివి నరసిహారావు ముందుగా దేశ ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దాలన్న సంకల్పంతో తన కార్యాచరణను ప్రారంభించారు. అలా పివి తనకు చేదోడువాదోడుగా, రాజకీయ మకిలి అంటని మన్మోహన్‌ను ఎంచుకోవడం ఓ పెద్ద మైలురాయిగా చెప్పుకోవాలి. అలా పివి మార్గనిర్దేశనంలో మన్మోహన్ ఆర్థికమంత్రిగా తనవంతు ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఆ సంస్కరణలే నేటికీ మనకు అన్నం పెడుతున్నాయి. పివి తీసుకుని వచ్చిన సంస్కరణలను ఆనాడు అంతా వ్యతిరేకించి నా.. ఇవాళ మనమంతా విదేశాల వైపు చూడగులుగుతున్నా..విదేశీ చదువులకు వెళుతున్నా, విదేశీ వస్తువులను కొనగలుగుతున్నా..అందుకు ఆనాటి సంస్కరణలే బీజం వేశాయి. అలా తొలిసారి మన్మోహన్ సింగ్ ఆర్థికమంత్రిగా 1991లో బడ్జెట్ ప్రవేశ పెట్టారు. ఆధునిక భారత్ వైపు అడుగులు వేయించిన 1991 బడ్జెట్‌పై మన్మోహన్ సింగ్‌కు సొంత పార్టీ నుంచి కూడా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ముఖ్యంగా ఎరువులు, పెట్రోల్, ఎల్‌పీజీ ధరలను పెంచడం చాలామంది ఎంపీలకు మింగుడు పడలేదు. కానీ, మన్మోహన్ మాత్రం ఆ వ్యతిరేకతను చాలా సున్నితంగా స్వీకరించారు. ఇదంతా ఆనాటి ప్రధానిగా పివి అంతరంగం నుంచి వచ్చిన నిర్ణయం. అందుకే నాటి ప్రధాని పీవీ నరసింహారావు కూడా సభ్యులను ఒప్పించే భారం మన్మోహన్ పై వేసి మౌనంగా ఉండిపోయారు. ఈనేపథ్యంలో మన్మోహన్ తోటి సభ్యులను ఒప్పించి.. మెప్పించి ముందడుగు వేశారు. ప్రధానిగా పీవీ నరసింహారావు బాధ్యతలు చేపట్టగానే.. ఆర్థికమంత్రిగా మన్మోహన్ సింగ్‌ను ఎంపిక చేశారు. ఈ నిర్ణయం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఎట్టకేలకు ఆయన 1991 జులై 24న గతంలో ఎప్పుడూ చూడని, భారత్ తలెత్తుకుని ముందుకు సాగేలా బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. తన బడ్జెట్‌లోని వివిధ అంశాలను మన్మోహన్ ఆనాడు మీడియాకు స్పష్టంగా వివరించారు. దానిని 'బ్జడెట్ విత్ హ్యూమన్ ఫేస్'గా అభివర్ణించారు. తీవ్ర విమర్శల మధ్య కూడా ఎరువులు, పెట్రోల్, ఎల్‌పీజీ ధరల పెంపును సమర్థించారు. మరోవైపు సొంత పార్టీ నేతల్లో వచ్చిన అసంతృప్తిని నాటి ప్రధాని నరసింహారావు గమనించి.. ఆగస్టు1న కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ మీటింగ్ ఏర్పాటుచేశారు. ఎంపీలు తమ ఆగ్రహం, అసంతృప్తిని బహిరంగంగా వెళ్లగక్కేందుకు అవకాశం ఇచ్చారు. వాటిని మన్మోహన్ నేరుగా ఎదుర్కొని సమాధానం చెప్పేలా నరసింహారావు మౌనంగా ఉన్నారు. ఈ సమావేశం 2, 3 తేదీల్లో ఇది సుదీర్ఘంగా కొనసాగింది. వాటిల్లో కూడా ప్రధాని పాల్గొన్నారు. ఈసందర్భంగా మన్మోహన్‌కు కేవలం మణిశంకర్ అయ్యర్, నాథూరామ్ మిర్ధా నుంచి మాత్రమే మద్దతు లభించింది. ఇది రాజీవ్‌గాంధీ ఆకాంక్షలకు తగినట్లు ఉందని నాడు అయ్యర్ వర్ణించారు. సభ్యులను శాంతపర్చేందుకు నాడు మన్మోహన్ ఎరువుల ధరల్లో స్వల్ప తగ్గింపును చేశారు. ఎల్‌పీజీ, పెట్రోల్ ధరల్లో మాత్రం రాజీ పడలేదు. మొత్తం మీద అన్ని పక్షాలను శాంతపరుస్తూనే.. ఎరువుల ధరలపై నియంత్రణ తొలగింపును కొనసాగించ గలిగారు. వాస్తవానికి బడ్జెట్ ప్రవేశపెట్టాల్సిన జులై నాటికి భారత విదేశీ మారకద్రవ్యం పూర్తిగా అడుగం టింది. దీంతో



ఆ నెల ఆర్‌బీఐ తన వద్ద ఉన్న 41 టన్నుల బంగారాన్ని బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ వద్ద కుదవపెట్టి విదేశీ మారక ద్రవ్యాన్ని తెచ్చుకొంది. ఇది కూడా కొన్నాళ్లు మాత్రమే దేశ అవసరాలు తీర్చగలదు. దీంతో పీవీ-మన్మోహన్ జోడీ వ్యతిరేకతను ఎదురీది దేశాన్ని సంక్షోభ సుడిగుండం నుంచి ఒడ్డుకు చేర్చింది. అలా ఒక్కో సంస్కరణతో ఆర్థికంగా భారత్‌ను బలోపేతం చేయడంతో పాటు..దేశాన్ని ప్రపంచ దేశాల సరసన నిలబెట్టే అతిపెద్ద కార్యక్రమం సాగింది. ఇవాళ మారుమూల గ్రామాలకు చెందిన వారు కూడా ఉన్నత చదువులకు విమానా లెక్కి వెళుతున్నారంటే అందుకు ఆనాటి ప్రధాని పివి దార్శనికత కారణం.

TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867
తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రిక
శనివారం 28 డిసెంబర్ - 2024

# రివ్యూ: మ్యాక్స్.. సుదీప్ నటించిన యాక్షన్ థ్రిల్లర్ ఎలా ఉంది?



మ్యాక్స్‌బీ నటీనటులు: సుదీప్, వరలక్ష్మీ శరత్‌కుమార్, సంయుక్త, సుధా బెలవాడి, సుకృత, సునీల్, శరత్ లోహితాశ్వ, అచ్యుత్‌కుమార్ తదితరులుబీ సంగీతం: అజనీశ్ లోకనాథ్‌బీ సినిమాటోగ్రఫీ: శేఖర్ చంద్రబీ ఎడిటింగ్: ఎస్.ఆర్.గణేశ్ బాబుబీ నిర్మాత: కలైపులి ఎస్.థాను, సుదీప్‌బీ దర్శకత్వం: విజయ్ కార్తికేయబీ విడుదల: 27-12-2024 కన్నడ నుంచి వచ్చిన మరో పాన్ ఇండియా చిత్రం 'మ్యాక్స్'. పలు భాషల్లో సినిమాలు చేసి ప్రేక్షకులకు చేరువైన కిచ్చా సుదీప్ ఇందులో కథానాయకుడు. 'ఈగ', 'బాహుబలి' తదితర చిత్రాలతో తెలుగు ప్రేక్షకులపై ప్రత్యేకమైన ముద్ర వేసిన నటుడాయన. మరి 'మ్యాక్స్'లో ఎలాంటి ప్రభావం చూపించాడు?యాక్షన్ థ్రిల్లర్ కథతో ఆయన థ్రిల్‌ను పంచాడా లేడా?అర్జున్ మహాక్షయ్ అలియాస్ మ్యాక్స్ (కిచ్చా సుదీప్) ఓ పోలీస్ అధికారి. ట్రాన్స్‌ఫర్లు, సస్పెండ్‌ల విషయంలో ఆయనకంటూ ఓ రికార్డ్ ఉంటుంది. అలా ఓ విషయంలో సస్పెండ్ అయి, తిరిగి పోలీస్‌స్టేషన్‌లో బాధ్యతలు తీసుకోవడానికి వెళుతూనే డ్యూటీ మొదలు పెడతాడు. ఓ మహిళా పోలీసుతో అసభ్యంగా ప్రవర్తించడంతో ఇద్దరు మంత్రుల కుమారుల్ని తీసుకెళ్లి స్టేషన్‌లో పెట్టేస్తాడు. అనూహ్యంగా ఆ ఇద్దరూ స్టేషన్‌లో చనిపోతారు. అసలు వాళ్లు చనిపోవడానికి కారణం ఏమిటి?మంత్రుల కుమారుల కోసం పోలీస్‌స్టేషన్‌పైకి దండెత్తిన గ్యాంగ్‌ని భయపడుతున్న తన పోలీస్ బృందంతో కలిసి మ్యాక్స్ ఎలా ఎదుర్కొన్నాడు?క్రైమ్ సీఐ రూప (వరలక్ష్మి శరత్‌కుమార్)కీ, మ్యాక్స్‌కీ మధ్య ఏం జరిగింది? ఈ కథలో గని భాయ్ (సునీల్) ఎవరు? తదితర విషయాల్ని తెరపై చూడాల్సిందే.

# రెండు పార్ట్‌లుగా విజయ్ దేవరకొండ గౌతమ్ తిన్ననూరి ప్రాజెక్టు





టాలీవుడ్ రౌడీ హీరో విజయ్ దేవరకొండ, జెర్సీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరి కాంబినేషన్ లో ఓ సినిమా రానున్న విషయం తెలిసిందే. 'వీడీ12' అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ ప్రాజెక్ట్ రానుండగా విజయ్ దేవరకొండ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ సినిమా తెరకెక్కుతుంది. సితార ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. అయితే ఈ సినిమాకు సంబంధించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు నిర్మాత నాగవంశీ. ఆయన మాట్లాడుతూ.. వీడీ12 ప్రాజెక్ట్ రెండు పార్టులుగా రాబోతుందని ప్రకటించాడు. ఈ ఆలోచన సినిమా తీస్తున్న టైంలో రాలేదని.. షూటింగ్ స్టార్ట్ అవ్వకముందే ఈ ఆలోచన వచ్చినట్లు తెలిపాడు. అయితే ఈ రెండు పార్టులలో రెండు వేరు వేరు కథలు ఉంటాయని నాగవంశీ చెప్పుకోచ్చాడు. మరోవైపు ఈ సినిమాను వచ్చే ఏడాది మార్చిలో తీసుకురావడానికి ప్లాన్ చేస్తున్నట్లు తెలిపాడు. ఒకవేళ ఆ టైంలో పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు ఉంటే తమ సినిమాను వాయిదా వేయనునట్లు చెప్పుకోచ్చాడు.

# అప్పుడు నేను రెబల్.. అనుకోకుండా సినిమాల్లోకి..: వెంకటేశ్



చదువుకునే రోజుల్లో తాను రెబల్ అంటూ వెంకటేశ్ నవ్వులు పూయించారు. 'అన్‌స్టాపబుల్' షోలో ఆయన సందడి చేశారు.బాలకృష్ణ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న ఈ కార్యక్రమంలో వెంకటేశ్‌తోపాటు ఆయన సోదరుడు సురేశ్‌బాబు, 'సంక్రాంతికి వస్తున్నాం' (వెంకటేశ్ హీరోగా రూపొందుతోంది) హీరోయిన్లు మీనాక్షి చౌదరి, ఐశ్వర్యా రాజేశ్, దర్శకుడు అనిల్ రావిపూడి, సంగీత దర్శకుడు భీమ్స్ పాల్గొన్నారు. బాలకృష్ణ.. వెంకటేశ్ స్టైల్‌ను (ఎఫ్ 2 మేనరిజం), వెంకీ.. బాలయ్య స్టైల్‌ను (తొడగొట్టడం) అనుకరించి అలరించారు. బాలకృష్ణ అడిగిన పలు ప్రశ్నలకు వెంకటేశ్ బదులిచ్చారు."నటుడిని కావాలని నేనెప్పుడూ అనుకోలేదు. విదేశాల్లో చదువుకోవాలి. అక్కడే స్థిరపడాలనుండేది. 1986లో ఇండియాకి తిరిగొచ్చాక ఏదైనా బిజినెస్ చేయాలని నిర్ణయించుకున్నా. కానీ, కుదర్లేదు. అనుకోకుండా 'కలియుగ పాండవులు'తో నటుడిగా మారాను. అప్పటికే నువ్వు (బాలకృష్ణ), చిరంజీవి, నాగార్జున ఇండస్ట్రీలో ఉన్నారు. స్కూల్, కాలేజీ రోజుల్లో రెబల్ నేను (నవ్వుతూ). అనేక మందితో గొడవ పడడం, ఎవరో వచ్చి ఆపడం.. ఇలా చాలా జరిగాయి" అని చెప్పారు.

# మహేశ్ వాయిస్ ఇచ్చిన 'ముఫాసా'.. కలెక్షన్స్ ఎంతంటే!




ప్రముఖ హాలీవుడ్ నిర్మాణసంస్థ డిస్నీ తెరకెక్కించిన 'ముఫాసా: ది లయన్ కింగ్' ఇటీవల విడుదలైన సంగతి తెలిసిందే.మహేశ్ బాబు వాయిస్ ఇచ్చిన ఈ చిత్రం దేశవ్యాప్తంగా మొదటివారం రూ.74 కోట్లు వసూలు చేసింది. ఇంగ్లిష్, హిందీ, తమిళ, తెలుగు భాషల్లో ఈ చిత్రం డిసెంబర్ 20న ప్రేక్షకుల ముందుకువచ్చింది. తాజాగా దీని కలెక్షన్ వివరాలు వెల్లడిస్తూ చిత్రబృందం ఓ పోస్టర్ విడుదల చేసింది. ఇంగ్లిష్‌లో రూ.26.75 కోట్లు వసూలుచేయగా.. హిందీ, తెలుగు భాషల్లో రూ.11.2కోట్లు, రూ.11.3 కోట్లు కలెక్షన్స్ సొంతం చేసుకుంది .అల్లు అర్జున్‌తో నన్ను పోల్చొద్దు.. ఎందుకంటే: అమితాబ్ బచ్చన్'ది లయన్ కింగ్'.. నాలుగేళ్ల కిందట ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంది. దానికి ప్రీక్వెల్‌గా 'ముఫాసా: ది లయన్ కింగ్' రూపొందింది. టైటిల్ రోల్‌కు అగ్ర కథానాయకుడు మహేశ్‌బాబు వాయిస్ ఓవర్ ఇవ్వడంతో ఈ మూవీపై మరింత ఆసక్తి ఏర్పడింది. ఈ సినిమాకు డబ్బింగ్ అందించడంపై మహేశ్ ఆనందం వ్యక్తంచేశారు. "మనకు తెలిసిన, ఇష్టపడే పాత్రకు కొత్త అంకం. తెలుగులో 'ముఫాసా'కు వాయిస్‌ని అందించినందుకు చాలా సంతోషిస్తున్నా. ఈ క్లాసిక్‌కి నేను విపరీతమైన అభిమానిని కావడంతో ఇది నాకెంతో ప్రత్యేకంగా ఉంది" అని తెలిపారు. మరోవైపు, ఈ సినిమా హిందీ వెర్షన్‌లో ముఫాసా పాత్రకు షారుక్ ఖాన్, ముఫాసా చిన్నప్పటి పాత్రకు ఆయన తనయుడు అబ్రం వాయిస్ ఓవర్ అందించారు. అలాగే ఇందులోని సింబా పాత్రకు షారుక్ పెద్ద కుమారుడు ఆర్యన్ ఖాన్ స్వరాన్ని అందించడం విశేషం.

# మనం ఏదైనా చేయగలం : సమంత




కష్టతర సమయాల్లో ఎలా ఉండాలో కొంతమంది సెలబ్రిటీలను చూసి నేర్చుకోవచ్చు. అలాంటి వారి జాబితాలో టాప్‌లో ఉంటుంది చెన్నై సుందరి సమంత. సోషల్ మీడియాలో చురుకుగా ఉండే ఈ భామ ఎప్పటికప్పుడు ఏదో ఒక పోస్ట్‌తో ఫాలోవర్లు, అభిమానుల్లో జోష్ నింపుతూంటుంది. తాజాగా ఉదయాన్నే మోటివేషన్ క్లాసులు చెబుతోంది. తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టిన పోస్ట్ నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. మార్నింగ్ మోటివేషన్.. మనం చేయగలం సామ్ మీ కలలను ఫాలో అవండి.. వాటికి మార్గం తెలుసు.. కొటేషన్‌ను హైలెట్ చేస్తూ.. బహుశా చూస్తూ కూర్చోవడం మంచిది. లేదంటే కాసేపు వేచి ఉండవచ్చు. బిజీ ప్రపంచంలో మీకు కావలసిందల్లా సాధారణ జీవితం. ప్రణాళిక లేకపోవడమనేది కూడా ప్రణాళికలో భాగమే కావచ్చు.. చక్కర్లు కొట్టడానికి.. హ్యాపీ హాలీడేస్ అంటూ క్యాప్షన్ ఇచ్చింది. సమంత ఓ వైపు బెడ్‌పై దుప్పటి కప్పుకొని హాయిగా నిద్రపోతున్న స్టిల్.. మరోవైపు వర్కవుట్ స్టిల్‌ను షేర్ చేయగా.. ఇప్పుడీ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. గతేడాది శాకుంతలం, ఖుషి సినిమాలతో ప్రేక్షకుల ముందుకొచ్చింది సామ్. ఆ తర్వాత హిందీలో వరుణ్ ధవన్‌తో సిటడెల్ వెబ్‌సిరీస్‌లో నటించింది. ఈ ప్రాజెక్టు తర్వాత సామ్ నుంచి కొత్త సినిమా ప్రకటన రావాల్సి ఉంది.



# జాక్వెలిన్‌కు ఆర్థిక నేరగాడు భారీ కానుక

బాలీవుడ్ నటి జాక్వెలిన్ ఫెర్నాండెజ్‌కు ఆర్థిక నేరగాడు సుఖేశ్ చంద్రశేఖర్ భారీ కానుక ఇచ్చాడు.క్రిస్మస్ కానుకగా ఆమెకు ఎంతో ఇష్టమైన పారిస్‌లో వైన్ యార్డ్‌ను గిఫ్ట్‌గా ఇస్తున్నట్లు తెలిపాడు. ఈమేరకు ఆమెకు క్రిస్మస్ సందేశం పంపించాడు. ఆమెను బేబీ గర్ల్, మై లవ్ అని సంబోధించాడు.

ఆమే.. నా బెస్ట్ ఫ్రెండ్: వెంకటేశ్

"బేబీ గర్ల్.. మేరీ క్రిస్మస్ మై లవ్. మనకెంతో ఇష్టమైన పండగ ఇది. కాకపోతే మనిద్దరం కలిసి జరుపులేకపోతున్నాం. ఏది ఏమైనా మన మనసులు ఎంతో చేరువయ్యాయి. నీ చేతులు పట్టుకొని అందమైన నీ కళ్లల్లోకి చూస్తూ క్రిస్మస్ శుభాకాంక్షలు చెప్పాలని ఉంది. దూరంగా ఉన్నప్పటికీ నేను నీ శాంతాక్లాజ్‌ను కాకుండా ఎవరూ ఆపలేరు. ఈ ఏడాది నీకు చాలా ప్రత్యేకమైన బహుమతి ఇవ్వాలనుకుంటున్నా. ఈరోజు నీకు వైన్ బాటిల్ గిఫ్ట్‌గా ఇవ్వడం లేదు. నువ్వు ఎప్పుడూ కలలు కనే కంట్రీ ఆఫ్ లవ్‌గా అభివర్ణించే పారిస్‌లో ఒక వైన్ యార్డ్‌నే కానుకగా ఇస్తున్నా. ఆ తోటలో నీ చేయి పట్టుకొని నడవాలని ఉంది. నేనొక పిచ్చోడినని ఈ ప్రపంచం అనుకోవచ్చు. నీ ప్రేమలో నిజంగానే నేను పిచ్చోడిని అయ్యా. నేను విడుదలయ్యే వరకూ ఎదురుచూస్తూ ఉండు. ఆ తర్వాత ఈ ప్రపంచమే మన జంటను చూస్తుంది" అని ఆయన రాసుకొచ్చాడు. సుఖేశ్ ఈవిధంగా లేఖలు రాయడం ఇదేమీ తొలిసారి కాదు. ఆయన గతంలోనూ జాక్వెలిన్‌కు ప్రేమ లేఖలు పంపించాడు.

సుఖేశ్ ప్రస్తుతం దిల్లీ జైల్లో ఉన్నాడు. సుఖేశ్ 2020 జూన్ నుంచి మే 2021 వరకు మొబైల్ ఫోన్లు, వాయిస్ మాడ్యూలర్లు వినియోగిస్తూ ర్యాన్‌బ్యాక్సీ మాజీ యజమాని శివీందర్ సింగ్ భార్య అధితిసింగ్‌కు ఫోన్లు చేశాడు. లా సెక్రటరీ అనూప్‌కుమార్‌గా పరిచయం చేసుకొన్నాడు. ఆమె భర్తకు బెయిల్ ఇప్పిస్తానని రూ.200 కోట్లకు పైగా వసూలు చేశాడు. ఎన్నాళ్లకూ బెయిల్ రాకపోవడంతో అధితికి అనుమానం వచ్చి పోలీసులను ఆశ్రయించడంతో విషయం బయటపడింది. ఈక్రమంలోనే ఆయన జాక్వెలిన్‌తో క్లోజ్‌గా ఉన్న ఫొటోలు బయటకు వచ్చాయి. ఆమె తన ప్రియురాలిగా చెప్పుకొచ్చాడు. మరోవైపు సుఖేశ్ చంద్రశేఖర్ తన జీవితాన్ని నరకప్రాయం చేశాడని జాక్వెలిన్ ఫెర్నాండెజ్ వాపోయింది. అతడు తన జీవితంతో ఆడుకొని తన కెరీర్‌ను, జీవనోపాధిని నాశనం చేశాడని న్యాయస్థానం ఎదుట వాంగ్మూలం ఇచ్చింది. హోంశాఖలో ఓ ముఖ్య అధికారిగా సుఖేశ్ తనను తాను జాక్వెలిన్‌కు పరిచయం చేసుకొన్నాడు.

# భారత ఆటగాళ్ల ఏకాగ్రత దెబ్బతీసే ప్రయత్నం




భారత్-ఆస్ట్రేలియా మధ్య మెల్ బోర్న్ లో జరుగుతున్న నాలుగో టెస్టులో ఇరు జట్ల ఆటగాళ్ల మధ్య మాటల యుద్ధం, బాహాబాహీ సాగుతున్నాయి. అదే సమయంలో ప్రత్యర్థి ఆటగాళ్ల ఏకాగ్రత దెబ్బతీసేందుకు ఏ చిన్న అవకాశం వచ్చినా కంగారూలు వదిలిపెట్టడం లేదు. ఇలాంటిదే ఓ ఘటన ఇవాళ మెల్ బోర్న్ టెస్టు రెండో రోజు చోటు చేసుకుంది. ఇవాళ ఆసీస్ తొలి ఇన్నింగ్స్ ముగిశాక భారత్ బ్యాటింగ్ ప్రారంభించి ఆరంభంలో వికెట్లు కోల్పోయింది. అయితే కోహ్లీ-జైశ్వాల్ ఆదుకున్నారు. విరాట్ కోహ్లీ-యశస్వీ జైశ్వాల్ ఇద్దరూ ఆసీస్ బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ పరుగులు రాబట్టారు. ఈ క్రమంలో జైశ్వాల్ కాస్త దూకుడుగా ఆడినా విరాట్ ఆచితూచి షాట్లు కొట్టాడు. ఈ క్రమంలోనే వీరి భాగస్వామ్యాన్ని విడదీసేందుకు ఆసీస్ కెప్టెన్ కమ్మిన్స్ పదే పదే బౌలర్లను కూడా మార్చాడు.అయినా ఫలితం లేని సమయంలో ఆసీస్ యువ ఓపెనర్ శామ్ కోన్ స్టాస్ రంగంలోకి దిగాడు. అయితే బౌలింగ్ చేయకుండా ఫీల్డింగ్ చేస్తున్న కోన్ స్టాస్ భారత ఆటగాళ్ల ఏకాగ్రత దెబ్బతీసే పని చేశాడు. విరాట్ కోహ్లీ-యశస్వీ జైస్వాల్ జోడీ ఏకాగ్రత దెబ్బతీయకపోతే వికెట్ పడదని భావించిన శామ్ కోన్ స్టాస్ .. ప్రేక్షకుల గ్యాలరీకి దగ్గరగా ఫీల్టింగ్ చేస్తూ వారిని రెచ్చగొట్టాడు. నినాదాలు చేస్తూ చప్పట్లు చరిచేలా వారిని ప్రోత్సహించాడు. దీంతో ప్రేక్షకులు కూడా కోన్ స్టాస్ సూచించిన విధంగా చేతులు విసురుతూ, చప్పట్లో చరుస్తూ నినాదాలు చేశారు. కాసేపు ఇదే పరిస్థితి కొనసాగింది. ఆ తర్వాత జైశ్వాల్ అనూహ్యంగా రనౌట్ కాగా.. అనంతరం కోహ్లీ కూడా బోలాండ్ కు చిక్కాడు. ఇదంతా చూస్తున్న వారికి మాత్రం ఆసీస్ మైండ్ గేమ్ ను జట్టులోకి కొత్తగా వచ్చిన కోన్ స్టాస్ త్వరగానే వంట బట్టించుకున్నాడుగా అనిపించింది.

# చేజేతులా తన వికెట్‌ను పారేసుకున్న యశస్వి జైస్వాల్



టీమిండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్(118 బంతుల్లో 11 ఫోర్లు, సిక్స్‌తో 82) ఘోర తప్పిదం చేశాడు. ఐదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న నాలుగో టెస్ట్‌లో అసాధారణ బ్యాటింగ్‌తో సెంచరీ దిశగా సాగిన యశస్వి జైస్వాల్.. చేజేతులా తన వికెట్‌ను పారేసుకున్నాడు. లేని పరుగు కోసం ప్రయత్నించి రనౌటయ్యాడు. భారత తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా పేసర్ స్కాట్ బోలాండ్ వేసిన 41వ ఓవర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఓవర్ ఐదో బంతిని బౌండరీ తరలించిన యశస్వి జైస్వాల్.. మరుసటి బంతిని మిడాన్ దిశగా ఆడి క్విక్ సింగిల్‌కు ప్రయత్నం చేశాడు. కానీ ఆ బంతి నేరుగా కమిన్స్ చేతులోకి వెళ్లడంతో కోహ్లీ సింగిల్‌కు ప్రయత్నించలేదు. బంతిని అందుకున్న కమిన్స్ వికెట్లను కొట్టగా.. మిస్సైంది. వికెట్ కీపర్ అలెక్స్ క్యారీ బంతిని అందకొని స్టంప్స్‌ను పడేసాడు. మరోవైపు జైస్వాల్ మాత్రం క్రీజు మధ్యలోనే ఆగిపోయాడు. దాంతో మూడో వికెట్‌కు నమోదైన 102 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. రోహిత్ శర్మ(3), కేఎల్ రాహుల్(24) త్వరగా ఔటైనా.. విరాట్ కోహ్లీతో కలిసి యశస్వి జైస్వాల్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. తనకే సాధ్యమైన షాట్లతో బౌండరీలు రాబట్టాడు. 81 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న యశస్వి జైస్వాల్.. అనంతరం అదే జోరు కనబర్చాడు. బౌండరీలతో వేగంగా పరుగులు రాబట్టాడు. మరోవైపు కోహ్లీ సైతం ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ బాల్స్ జోలికి పోకుండా ఏకాగ్రతతో బ్యాటింగ్ చేశాడు. ఈ జోడీని విడదీసేందుకు కమిన్స్ తీవ్ర ప్రయత్నాలు చేశాడు. కానీ యశస్వి జైస్వాల్ అనవసర పరుగు కోసం ప్రయత్నించి మూల్యం చెల్లించుకున్నాడు. ఆ వెంటనే ఏకాగ్రత కోల్పోయిన కోహ్లీ సైతం ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ డెలివరీని ఆడబోయి కీపర్ క్యాచ్‌గా పెవిలియన్ చేరాడు. దాంతో 157 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. క్రీజులో ఆకాశ్ దీప్(0 బ్యాటింగ్)తో పాటు రిషభ్ పంత్(3 బ్యాటింగ్) ఉన్నాడు.

# రాహుల్?పై స్లెడ్డింగ్?కు పాల్పడ్డ నాథన్ లియాన్




బాక్సింగ్ డే టెస్టు తొలి ఇన్నింగ్స్?లో టీమ్‌ఇండియా బ్యాటర్ కేఎల్ రాహుల్ 24 పరుగులు చేసి పెవిలియన్ చేరాడు. ఈ ఇన్నింగ్స్?లో 42 బంతులు ఎదుర్కొన్న రాహుల్ క్రీజులో కాస్త కుదురుకున్నట్లు కనిపించినా, కమిన్స్? బౌలింగ్?లో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. అయితే రాహుల్ బ్యాటింగ్?కు రాగానే ఆసీస్ స్పిన్నర్ నాథన్ లియాన్ అతడి ఏకాగ్రత దెబ్బతీసే ప్రయత్నం షురూ చేశాడు. తన మాటలతో కవ్వింపు చర్యలకు పాల్పడ్డాడు. 'సిరీస్?లో ఓపెనర్?గా రాణిస్తున్నావ్ కదా. ఏం తప్పు చేశావు. నీకు ఈ డిమోషన్ ఏంటి? ఓపెనర్?వి వన్ డౌన్?లో బ్యాటింగ్?కు వచ్చావేంటి?' అంటూ రాహుల్?పై స్లెడ్డింగ్?కు పాల్పడ్డాడు. లియాన్ కామెంట్స్? స్టంప్ మైక్?లో రికార్డయ్యాయి. ప్రస్తుతం ఇవి సోషల్ మీడియాలో వైరల్? అయ్యాయి. గతంలోనూ భారత బ్యాటర్లను ఆసీస్ ప్లేయర్లు స్లెడ్జింగ్ సందర్భాలు చాలానే ఉన్నాయి. బోర్డర్- గావస్కర్ ట్రోఫీలో కేఎల్ రాహుల్ మెరుగైన ప్రదర్శన కనబరుస్తున్నాడు. పెర్త్ టెస్ట్?లో రెండో ఇన్నింగ్స్?లో ఆకట్టుకున్న రాహుల్, తర్వాత మ్యాచ్?ల్లోనూ రాణించాడు. గబ్బా టెస్టు డ్రా గా ముగియడంలోనూ రాహుల్ పాత్ర ఉంది. అయితే గత రెండు మ్యాచ్?ల్లో మిడిల్ ఆర్డర్?లో బ్యాటింగ్?కు దిగిన కెప్టెన్ రోహిత్ శర్మ ఘోరంగా విఫలయ్యాడు. దీంతో బాక్సింగ్ డే టెస్టులో యశస్వితో కలిసి రోహిత్ శర్మ ఓపెనర్?గా బరిలోకి దిగాడు. అందువల్లే రాహుల్ వన్? డౌన్?లో రావాల్సి వచ్చింది. ఇదే విషయం గురించి ఆసీస్ స్పిన్నర్ నాథన్ లియాన్ కామెంట్స్ చేశాడు. ఓపెనర్? నుంచి మూడో స్థానం?లో బ్యాటింగ్ చేయడానికి నువ్వు ఏమి తప్పు చేశావని లియాన్ స్లెడ్జింగ్?కు పాల్పడ్డాడు. ఈ టెస్టులో రెండో రోజు ఆట ముగిసే సమయానికి టీమ్ ఇండియా తొలి ఇన్నింగ్స్ లో 5 వికెట్ల నష్టానికి 164 పరుగులు చేసింది. క్రీజులో రిషభ్ పంత్ (6), రవీంద్ర జడేజా (4) ఉన్నారు. భారత్ ఫాలో ఆన్ గండం నుంచి తప్పించుకోవాలంటే మరో 111 పరుగులు చేయాలి. అంతకుముందు తొలి ఇన్నింగ్స్?లో ఆసీస్ 474 పరుగులు చేసి ఆలౌట్ అయ్యింది.